www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల : 5.00
Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
హైదరాబాద్ | సంపుటి :1 | సంచిక : 357 | బుధవారం | 5 జూన్ 2024



సమరోత్సాహంతో భారత్
నేడు ఐర్లాండ్‌తో తొలి పోరు
8 లో..



# మోడీ హ్యాట్రిక్

మూడోసారి అధికారం కమలదళానిదే

## సీట్లు తగ్గినా.. అధిక్యం దిశలో ఎన్డీయే..!

### 300 మార్క్ సీట్లలో ఆధిక్యం

- పలు రాష్ట్రాల్లో దాదాపు క్లీన్ స్వీప్ దిశగా బీజేపీ
- గాంధీనగర్‌లో అమిత్ షా ఘన విజయం
- రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో గెలుపు
- బీహార్‌లో ఆర్జేడికి కోలుకోలేని దెబ్బ
- 29 స్థానాల్లో ఎన్‌డీఏ కూటమికి అవకాశాలు
- ఒడిశాలో ముగిసిన నవీన్ పట్నాయక్ శకం
- బీజేడీ ప్రభుత్వానికి బీజేపీ చెక్
- నవీన్ డబుల్ హ్యాట్రిక్ ఆశలకు బ్రేక్
- ఫలితాల సరళిలో వెనుకంజలో బీజేడీ
- స్పష్టమైన మెజారిటీ దిశగా బీజేపీ అడుగులు

**న్యూఢిల్లీ :** సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే హ్యాట్రిక్ దిశగా దూసుకెళ్తోంది. 'ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్' నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన ఎన్డీయే.. 300 మార్క్ సీట్లలో ఆధిక్యం ప్రదర్శిస్తోంది. గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల్లో దాదాపు క్లీన్ స్వీప్ దిశగా సాగుతోంది. యూపీ, మహారాష్ట్ర, వెస్ట్ బెంగాల్ లాంటి పెద్ద రాష్ట్రాల్లో నెక్ టు నెక్ ఫైట్ నడుస్తోంది. దేశం లోనే అత్యధిక లోక్‌సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఇండియా కూటమి హవా కొనసాగుతోంది. అక్కడి 80 స్థానాల్లో మెజారిటీ స్థానాలు కూటమి కైవసం చేసుకోబోతుంది.. ఇప్పటికే 40కి పైగా స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యం కనబరుస్తోండగా.. బీజేపీ 36 స్థానాల్లో మాత్రమే లీడిరగ్ లో ఉంది. గత ఎన్నికల్లో 62 స్థానాలు ఈ రాష్ట్రం లోనే గెలిచిన బీజేపీకి, ఈ సారి ఎదు రుగాలి వీస్తోంది. మహారాష్ట్రలో మొత్తం 48 స్థానాలు ఉండగా.. ఎన్డీయే, ఇండియా కూటముల మధ్య టఫ్ ఫైట్ నడుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన కౌంటింగ్‌లో 26 స్థానాల్లో ఎన్డీయే, 20 స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యంలో ఉంది. వెస్ట్ బెంగాల్ లోనూ తృణమూల్ కాంగ్రెస్ హవా కనిపిస్తోంది..గత ఎన్నిక ల్లో 22 స్థానాలు సాధించిన టీఎంసీ.. ఈ సారి కూ డా 22 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. అయితే, 2019 ఎన్నికల్లో

మిగతా 2 లో

# తెలంగాణలో జాతీయ పార్టీలదే హవా..

### అందుకోని డబుల్ డిజిట్ టార్గెట్..

- 14 సీట్లు గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారం
- 8 సీట్లతో సరిపెట్టుకున్న హస్తం
- కాంగ్రెస్, బీజేపీ మధ్య టఫ్ ఫైట్
- తన సీటును దక్కించుకున్న ఎంఐఎం
- వరుసగా 5సార్లు గెలిచిన రికార్డు
- లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ఘోర పరాజయం
- సొంత జిల్లాలో సీఎం రేవంత్‌కు ఝలక్

2 లో..

## లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తీర్పు అస్పష్టం

- మరోమారు సంకీర్ణానికి ఓటేసిన ప్రజలు
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు దక్కని సంపూర్ణ మెజార్టీ
- 246 సీట్ల వద్దే ఆగిన బీజేపీ ప్రయాణం
- మోడీ నాయకత్వంపై అప్పుడే అనుమానాలు
- మెజార్టీ ఎన్‌డీఏ పక్షాల చేతిలో ప్రభుత్వ భవితవ్యం
- ఎన్‌డీఏలో కీలకం కానున్న చంద్రబాబు, నితీశ్ కుమార్
- ఆచితూచి అడుగులు వేయనున్న కాంగ్రెస్ కూటమి
- నేడు ఎన్‌డీ కూటమి నేతల సమావేశం

2 లో..

## చంద్రబాబుకు అభినందనలు తెలిపిన సీఎం రేవంత్

**హైదరాబాద్, ప్రజానావ :** ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి. ఏ పార్టీ గెలిచినా సాధారణ మెజారిటీ వస్తుందని అంతా భావించగా.. ఎగ్జిట్ పోల్స్ కు భిన్నంగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించింది. ఏపీ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీఏ కూటమికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు అభినందనలు తెలిపారు.





3 లో..

## 9న చంద్రబాబు ప్రమాణ స్వీకారం

- అమరావతిలోనే ఏర్పాట్లు
- డిప్యూటీ సీఎంగా పవన్..?



2 లో..

చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు
## కేసీఆర్ శుభాకాంక్షలు

# ఫలితాలతో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

3 లో..

- భారీ నష్టాల్లో కొనసాగిన సెన్సెక్స్, నిఫ్టీ
- ఒక్కరోజే రూ. 26 లక్షల కోట్ల సంపద ఆవిరి
- భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు





3 లో..

## సీఎం పదవికి జగన్ రాజీనామా

- ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేశాయి
- అవ్వాతాతలు, అక్కాచెల్లెమ్మలకు మంచే చేశా
- రైతన్నలకు, విద్యార్థులకు ఎంతో మేలు చేశా
- అయినా వారి ప్రేమాను రాగాలు ఏమయ్యాయో
- ఫలితాలపై ఆవేదన వ్యక్తం చేసిన జగన్

# తెలంగాణలో జాతీయ పార్టీలదే హవా..

**హైదరాబాద్, ప్రజానావ :** తీవ్ర ఉత్కంఠ నడుమ కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకుంది. అసెంబ్లీ ఎన్నికల పరిణామాలతో అలర్ట్ అయిన పార్టీలు పార్లమెంట్ ఎలక్షన్‌లో డబుల్ డిజిట్‌ను టార్గెట్‌గా పెట్టుకున్నాయి. ఎన్నికల ప్రచారంలో 10 స్థానాలకు పైగా గెలుపే లక్ష్యంగా పని చేశాయి. కానీ, ఏ పార్టీ కూడా ఈ టార్గెట్‌ను రీచ్ కాలేదు.అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో ఊపు మీదున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే హవాను కొనసాగించాలని అనుకుంది. 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా అడుగులు వేసింది. బలమైన అభ్యర్థులను ఏరికోరి బరిలో నిలిపింది. కొన్ని స్థానాల్లో గెలుపు అంచనా ముందే వేసినా, మరికొన్నిచోట్ల కష్టపడితే డబుల్ డిజిట్ కచ్చితంగా అందుకోవచ్చని అనుకుంది. ఢిల్లీ నుంచి పార్టీ పెద్దలను పట్టుకొచ్చి విస్తృతంగా ప్రచారం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ తప్పులను ఎత్తిచూపుతూ, కాంగ్రెస్ గెలుపు అవసరాన్ని వివరిస్తూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ శ్రేణులు కూడా ఎంతో ఉత్సాహంగా ప్రచారం చేసి అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డారు. కానీ, అనుకున్న 14 సీట్ల టార్గెట్‌ని మాత్రం రీచ్ కాలేకపోయింది కాంగ్రెస్.దెబ్బ తిన్న పులి తిరిగి పంజా విసిరితే తట్టుకోలేరంటూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ గురించి తెగ ఊదరగొట్టాయి బీఆర్ఎస్ వర్గాలు. పార్లమెంట్ ఎన్నికలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాయి. 5 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని ఇటు మీడియా ముందు, అటు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశాయి. 12 సీట్లలో గెలుస్తామని కేసీఆర్ కూడా ధీమాగా చెప్పారు. బస్సు యాత్ర పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఏదో తిట్టామన్నట్టుగా బీజేపీపై విమర్శలు చేసి యాత్రను మమ అనిపించారు. చివరకు 12 కాదు కదా, ఘోర పరాజయాన్ని చవి చూశారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ షేర్ పెంచుకుంది బీజేపీ. జాతీయ అంశాలే కీలకంగా ఉండే పార్లమెంట్ ఎన్నికల్లోనూ 10-12 సీట్లను టార్గెట్‌గా పెట్టుకుని పని చేసింది. మోదీ, అమిత్ షా, నడ్డా ఇలా జాతీయ నేతలంతా తెలంగాణకు క్యూ కట్టి ప్రచారం చేశారు. ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినదించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను తిట్టిపోశారు. కానీ, టార్గెట్‌ను మాత్రం అందుకోలేకపోయారు. డబుల్ డిజిట్‌కు తక్కువగానే సీట్లను సాధించారు. కానీ, పెరిగిన ఓట్ షేర్ బీజేపీకి బూస్టప్ అని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా మూడు ప్రధాన పార్టీల డబుల్ డిజిట్ ఆశ నెరవేరలేదు. మరోవైపు తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో పోరు హోరా హోరీగా సాగుతోంది. ముఖ్యంగా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీకు, బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత ఇద్దరూ బరిలో నిలిచారు. అయితే ఇప్పటి వరకూ జరిగిన కౌంటింగ్లో రెండు సార్లు మాధవీలత అసదుద్దీన్ పై ఆధిక్యలోకి రావడం విశేషం. 12 రౌండు ముగిసే సమయానికి మాధవీలత కంటే అసదుద్దీన్ అధిక్యంలో కొనసాగారు. చివరి వరకు ఫలితం ఉత్కంఠగా సాగింది. ఒకానొక సమయంలో 33వేల ఓట్ల మెజార్టీతో అసదుద్దీన్ కు ఓట్లకు కాస్త దగ్గరగా వచ్చారు మాధవీలత. కానీ చివరి రౌండులో అసదుద్దీన్ విజయం సాధించారు. ఇక అసదుద్దీన్ రాజకీయ నేపథ్యం చూస్తే.. హైదరాబాద్ నియోజకవర్గంలో 1984 నుండి ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధికంగా ఉన్నారు. అసదుద్దీన్ తండ్రి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ వరుసగా 6 సార్లు ఈ స్థానంలో గెలుపొందారు. 1996లో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు బీజేపీ తరపున పోటీ చేసి సలావుద్దీన్ చేతిలో 73 వేల ఓట్లతో ఓడిపోయారు. తండ్రి ప్రస్థానం ముగిశాక 2004, 2009, 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి వరుసగా నాలుగోసారి విజయం సాధించారు అసదుద్దీన్ ఓవైసీ. అయితే బీజేపీ నుంచి భగవంత రావు, బీఆర్ఎస్ నుంచి పుస్తే శ్రీకాంత్, కాంగ్రెస్ నుంచి ఫిరోజ్ ఖాన్ పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2024లో ఇదే హైదరాబాద్ నియోజకవర్గం నుంచి ఎంపీగా అసదుద్దీన్ ఒవైసీ పోటీ చేశారు. అయితే ఎప్పుడూ లేనంత టఫ్ ఫైట్?ను ఎదుర్కొన్నారు. బీజేపీ తరపున విరించి హాస్పిటల్ మాజీ ఛైర్మన్ మాధవి లత పోటీ చేశారు. చివరి వరకు హోరా హోరీగా సాగిన పోరులో మాధవీలతపై 2,97,031 ఓట్ల తేడాతో ఘనవిజయం సాధించారు. దీంతో వరుసగా ఐదు సార్లు ఇదే నియోజకవర్గం నుంచి విజయం సాధించిన నాయకుడిగా రికార్డు సృష్టించారు. మరోవైపు సిఎం రేవంత్ రెడ్డికి సొంత జిల్లా ప్రజలు షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి అపజయం ఖాయమయ్యింది. ఇక్కడ బిజెపి అభ్యర్థి డికె అరుణ విజయం దాదపుగా ఖారారు అయ్యింది. లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నది. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, బీజేపీ 8 చోట్ల లీడ్‌లో కొనసాగుతున్నది. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానంలో ఆయనకు భంగపాటు తప్పేలా లేదు. ఇప్పటి వరకు ఆ స్థానంలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ 25,957 ఓట్ల తేడాతో ముందంజలో ఉన్నారు. ఇప్పటికే మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం ఎదురైన విషయం తెలిసిందే. తాజాగా లోక్‌సభ ఎన్నికల్లోనూ మహబూబ్‌నగర్ ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓట్లు వేశారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఉండటం గమనార్హం. మొత్తంగా డికె అరుణ జెండా ఎగరేయడం ఖాయం. లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఘోర పరాభవం తప్పేలా లేదు. ఒక్కటంటే ఒక్క సీటులో కూడా గెలిచే అవకాశం కనిపించడం లేదు. మెదక్‌లో సైతం బిఆర్ఎస్ వెనకబడి పోయింది. ఈ సీటుపై ఉన్న ఆశలు కూడా గల్లంతయ్యాయి. మొత్తంగా ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీ బోణి కొట్టలేదనే చెప్పాలి. తాజా ఓట్ల లెక్కింపు ప్రకారం బిజెపి, కాంగ్రెస్ 8 స్థానాల చొప్పున గెలుపుదిశగా ఉన్నాయి. ఎంఐఎం తన హైదరాబాద్ సీటును నిలుపుకోనుంది. ఎగ్జిట్ పోల్ చెప్పినట్లే తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోటి కొనసాగుతుంది. మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ సెంటర్ నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి వెళ్లిపోయారు. దాదాపు లక్ష ఓట్ల మెజార్టీతో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ముందున్నారు. దేశంలోనే అత్యధిక ఓటర్లు ఉన్న పార్లమెంట్ స్థానంగా మల్కాజ్ గిరి సీటుకు పేరుంది. ప్రజల తీర్పును స్వాగతిస్తున్నా అని లక్ష్మారెడ్డి విరీడియాతో అన్నారు. ఇంకా ఎన్నికల కౌంటింగ్ పూర్తి కాలే కానీ, ఈటల విజయం దాదాపు ఖరారైనట్టే అని ఆ పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సొంత పార్టీ వారు ఏమైనా బిజెపికి ఓటు వేశారా అని ఆయనను అడిగగా.. లేదు మా పార్టీ వారు మాకే ఓటు వేశారని సమాధానం ఇచ్చారు. పూర్తిగా ఇంకా ఎన్నికల కౌంటింగ్ కాలేదు కానీ బిజెపి ముందంజలో ఉంది అని అన్నారు. మా పార్టీ నాయకుడు సూచన మేరకు రాజకీయ భవిష్యత్తు ఉంటుంది అని అన్నారు. గతంలో ఈ సీటు నుంచి ప్రస్తు సిఎం రేవంత్ ప్రాతినిధ్యం వహించారు.

### చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు
## కేసీఆర్ శుభాకాంక్షలు

**హైదరాబాద్, ప్రజానావ :** ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఘన విజయం సాధించిన టీడీపీ జనసేన కూటమికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను అభినందిం చారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారిక వైసీపీ పార్టీకి ప్రజలు భారీ షాకిచ్చారు. 175 స్థానాలకు 175 స్థానాల్లో గెలుస్తామన్న వైఎస్ జగన్ అంచనాలను తలకిందులు చేస్తూ టీడీపీ కూటమికి పట్టం కట్టారు. టీడీపీ కూటమి 164 సీట్లలో గెలుపొందగా.. వైసీపీ కేవలం 10 సీట్లలోనే ఆధిక్యంలో ఉంది.

# ఢిల్లీలో ఏడు సీట్లు బీజేపీ వశం

### సత్తా చాటలేకపోయిన ఆప్

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో అధికారంలో ఉన్న 'ఆమ్ ఆద్మీ పార్టీ', ఉత్తరప్రదేశ్‌లో ఒకప్పుడు చక్రం తిప్పి, గత ఎన్నికల్లోనూ గట్టి ఉనికిని చాటుకున్న మాయావతి సారథ్యంలోని బీఎస్‌పికి 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు చేదు అనుభవాన్ని మిగిల్చాయి. 2019 ఎన్నికల్లో ఒక్క పార్లమెంటు స్థానం కూడా గెలుచుకోని 'ఆమ్ ఆద్మీ పార్టీ' ఈసారి (2024) కూడా ఎన్నికల్లోనూ ఖాతా తెరవకుండానే చతికిలపడిరది. బీజేపీ మరోసారి ఢిల్లీలోని 7 లోక్‌సభ నియోజకవర్గాల్లో విజయకేతనం ఎగురవేసింది. కొద్దిలో కొద్దిగా ఊరట అన్నట్టుగా 'ఆప్' పంజాబ్‌లో ఒక సీటు గెలుచుకుంది. ఉత్తరప్రదేశ్‌కు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా, దళిత పవర్‌హౌస్‌గా పేరున్న మాయావతి పార్టీ బీఎస్‌పీ ఈసారి ఖాతా తెరవకుండానే చతికిలపడిరది. బీఎస్‌పీ మొత్తం 80 సీట్లలో పోటీ చేసినప్పటికీ ఒక్క సీటు కూడా గెలుచుకోకపోవడం ఆ పార్టీని విస్తుపోయేలా చేసింది. 68 ఏళ్ల మాయావతి 1995, 1997, 2002, 2007లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు.

# మోడీ హ్యాట్రిక్

### మూడోసారి అధికారం కమలదళానిదే

(మొదటి పేజీ తరువాయి)

18 స్థానాలు గెలిచిన బీజేపీ మాత్రం 12 స్థానాల్లోనే లీడిరగ్ లో ఉంది.. మెజారిటీ స్థానాలు సాధించాల్సిన పెద్ద రాష్ట్రాల్లోనే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి వ్యతిరేక పవనాలు వీస్తుండటం తో.. భారీ మెజారిటీపై అంచనాలు పెట్టుకున్న ఎన్డీ యే 3 వందల స్థానాల దగ్గరే ఆగి పోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఎన్డీఏ కూటమికి తొలి విజయం దక్కింది. గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీచే స్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా గెలుపొందారు. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సోనాల్ రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొత్తం పోల్కైన ఓట్లలో అమిత్ షాకు 5,06,731 ఓట్లు రాగా, రమణ్‌భాయ్‌కి 1,10,219 ఓట్లు పోలయ్యాయి. ఇక బహుజన్ సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మహమ్మద్ అనీశ్ దేశాయ్‌కి డిపాజిట్ దక్కలేదు. ఆయనకు 3,244 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాగా, కేంద్రంలో ఎన్డీయే మరోసారి ప్రభుత్వ ఏర్పాటు దిశగా కొనసాగుతున్నది. ఇప్పటివరకు 297 చోట్ల ఎన్డీఏ కూటమి ఆధిక్యంలో కొనసాగుతుండగా, ఇండియా బ్లాక్ 225 స్థానాల్లో మెజార్టీలో ఉన్నది. ఇప్పటివరకు ఇరు కూటములు ఒక్కో చోట విజయం సాధించారు. మరో 19 సీట్లలో ఇతరులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు. బీహార్‌లో ఆర్జేడీకి కోలుకోలేని విధంగా ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలోని మొత్తం 40 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో ఎన్డీఏ కూటమి దూసుకుపోతున్నది. సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ 13 సీట్లలో లీడ్‌లో ఉండగా, బీజేపీ 11 చోట్ల, లోక్‌జనశక్తి 5 చోట్ల తిరుగులేని ఆధిక్యంలో దూసుకుపోతు న్నాయి. ఇక ఇండియా కూటమిలోని ఆర్జేడీ 4, సీపీఐఎం ఎల్ 2, సీపీఐ, కాంగ్రెస్, హెచ్ఏఎంఎస్ ఒక్కో చోట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. ఇతరులు 2 సీట్లలో లీడ్‌లో ఉన్నారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ కుమార్తె మిరీసా భారతి పాటలీపుత్రలో బీజేపీపై 6,665 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇక సరన్‌లో పోటీచేస్తున్న లాలూ చిన్న కుమార్తె రోహిణి ఆచార్యపై బీజేపీ అభ్యర్థి 998 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. ఈ క్రమంలో దేశ రాజకీయాలు మారుతున్నాయి. ఇప్పుడు అంతా మోడీకి వ్యతిరేకంగా జట్టు కట్టే ఛాన్స్ కోసం చూస్తున్నారు. యూటర్న్ రారాజు'గా పేరొందిన బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మరోసారి యూ%-%టర్న్ తీసుకోబోతు న్నారా? సార్వత్రిక ఎన్నికల ముంగిట ఇండియా కూటమి ని వీడి ఎన్డీఏలో చేరిన ఆయన.. ఇప్పుడు తిరిగి ఇండియా కూటమిలోకి వెళ్లబోతున్నారా? ప్రస్తుత పరిస్థితుల్ని బట్టి చూస్తే.. ఆ ప్రశ్నకు అవుననే సమాధానాలే రాజకీయ విశ్లేషకుల నుంచి ఎక్కువగా వినిపిస్తున్నాయి. అఫ్‌కోర్స్.. ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ మ్యాజిక్ ఫిగర్‌ని దాటేసిన మాట వాస్తవమే. కానీ.. ఇండియా కూటమికి వచ్చిన స్థా నాలు మాత్రం ఎవ్వరూ ఊహించనివి. ఎన్నికల ముందు బీజేపీ హవా ఎక్కువగా ఉండటం చూసి.. ఇండియా కూటమికి కనీసం 150 స్థానాలు కూడా రాకపోవచ్చని అందరూ అంచనా వేశారు. ఎగ్జిట్ పోల్స్ కూడా అవే లెక్కలు చెప్పాయి. ఈసారి ఎన్డీఏ 350కి పైగా స్థానాలతో భారీ విజయం సాధిస్తుందని, ఇండియా కూటమి 150 స్థానాల్లోపే పరిమితం కావొచ్చని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. కానీ.. ఆ అంచనాలకు భిన్నంగా కూటమి దూసుకుపోతోంది. 230 నుంచి 240 స్థానాల్ని కైవసం చేసుకునే అవకాశం కనిపిస్తోంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్ అయిన 272కు దరిదాపుల్లో ఆ కూటమి ఉంది. ఇలాంటి తరుణంలో.. నితీశ్ కుమార్ తిరిగి ఇండియా అలయన్స్ లోకి వస్తే, కూటమి విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరు. కొన్ని రోజుల క్రితమే.. ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్య మంత్రి తేజస్వి యాదవ్ ఒక పెద్ద ప్రకటన చేశారు. తన పార్టీని కాపాడుకోవడం కోసం నితీశ్ కుమార్ ఏమైనా చేస్తారని, అందుకోసం జూన్ 4వ తేదీ తర్వాత ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకోవచ్చని కుండబద్దలు కొట్టారు. అంటే.. ఇండియా కూటమిలోకి ఆయన తిరిగి రావొచ్చని పరోక్ష సంకేతాలు ఇచ్చారు. అసలే ఇండియా కూటమి ఏర్పాటు లో నితీశ్ కుమార్ అత్యంత కీలక పాత్ర పోషించారు కాబట్టి.. ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ఆయన కూటమి లోకి తిరిగొచ్చినా ఆశ్చర్యనపోనక్కర్లేదు. ఒకవేళ అదే జరిగితే మాత్రం.. ఎన్డీఏకు ఆయన గండి కొట్టినట్టే! అప్పు డు ఇండియా కూటమికే గెలుపవకాశాలు ఉంటాయి. కేవలం నితీశ్ కుమార్ రావడంతో ఇండియా కూటమికి ఆధిక్యం దక్కకపోవచ్చు. కానీ, ఆయన ఇచ్చే ట్విస్ట్‌కి ఇతర ప్రాంతీయ పార్టీలూ ఇండియా కూటమికి మద్దతు ఇవ్వొచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ ఇండియా కూటమి 240 స్థానాల్లో నెగ్గి, అటు జనతాదళ్ (యూ) బిహార్‌లో 13-14 సీట్లు గెలిస్తే.. అప్పుడు ఇండియా కూటమి ఖాతాలోకి 253-254 సీట్లు వచ్చి చేరుతాయి. మరోవైపు.. బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌కి అటుఇటుగా స్థానాల్ని కైవసం చేసుకోవచ్చు. కాబట్టి.. ఇండియా కూటమి గెలవాలంటే, ఇతర ప్రాంతీయ పార్టీల మద్దతు కూడబెట్టుకోవాల్సి వస్తుంది. మరి.. ÷న్కెల్ రిజల్ట్స్ ఎలా వస్తాయో చూడాలి. ఒడిశా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో అధికార బిజూ జనతాదళ్ పార్టీ ఫలితాల సరళిలో వెనుకంజలో ఉంది. దాదాపు ఓటమి దిశగా పతనం అంచున పయనిస్తోంది. ఇప్పటి వరకు వరుసగా ఐదుసార్లు ఆ రాష్ట్రంలో అధికారాన్ని సొంతం చేసుకున్న బీజూ జనతా దళ్(బీజేడీ) అధినేత నవీన్ పట్నాయక్.. ఈ సారి డబుల్ హ్యాట్రిక్‌పై కన్నేశారు. కానీ నవీన్ పట్నాయక్ ఆశలు ఆవిరయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అధికార బిజూ జనతా దళ్ తర్వాత స్థానంలో ఉంది. ఈ దఫా ఒడిశాలో ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్?కు బీజేపీ నుంచి గట్టి పోటీనే ఎదురైంది. సంబల్ పుర్?లో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఆధిక్యంలో ఉండగా, పూరీ నుంచి సంబిత్ పాత్రా ముందంజలో ఉన్నారు. బిజూ జనతా దళ్ అధినేత నవీన్ పట్నాయక్ కంటాబాంజీ నుంచి ఆధిక్యంలో కొనసాగుతున్నారు.ఒడిశా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికార బిజూ జనతాదల్ (బీజేడీ) వెనుకబడిరది. నవీన్ పట్నాయక్ ఆరోగ్యంపై బీజేపీ చేసిన వ్యతిరేక ప్రచారం వర్కవుట్ అయినట్లు కనిపిస్తోంది. ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ ఆరోగ్యం క్షీణించడంపై దర్యాప్తు చేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు అప్పట్లో దుమారం రేపాయి. దీనిపై నవీన్ పట్నాయక్ మోదీ వ్యాఖ్యలపై మండిపడ్డారు. కాగా సుదీర్ఘ కాలంగా పవర్‌లో ఉన్న బీజేడీపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చినట్లు కనిపిస్తోంది.మొత్తం 147 సీట్లున్న ఒడిశా అసెంబ్లీలో బీజేపీ 74, బీజేడీ 46 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. ఫలితాల సరళి ప్రకారం బీజేపీ ఆధిక్యం ప్రదర్శిస్తోంది. కాషాయ పార్టీ మేజిక్ ఫిగర్ దాటి అత్యధిక సీట్లలో ముందుండగా బీజేడీ తక్కువ సీట్లలో ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ 12 సీట్లలో ఇతరులు 3 సీట్లలో ముందంజలో ఉన్నారు. ఒడిశాలో అధికార బీజేడీకి బిగ్ షాక్ తగిలింది. రాష్ట్రంలో తొలిసారి అధికారం దక్కించుకునే దిశగా బీజేపీ పయనిస్తోంది. అత్యధిక అసెంబ్లీ సీట్లలో బీజేపీ ఆధిక్యంలో కొనసాగుతోంది. అధికార బిజూ జనతా దళ్ తర్వాత స్థానంలో ఉంది. ఈ దఫా ఒడిశాలో ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్?కు బీజేపీ నుంచి గట్టి పోటీనే ఎదురైంది. సంబల్ పుర్?లో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఆధిక్యంలో ఉండగా, పూరీ నుంచి సంబిత్ పాత్రా ముందంజలో ఉన్నారు. బిజూ జనతా దళ్ అధినేత నవీన్ పట్నాయక్ కంటాబాంజీ నుంచి ఆధిక్యంలో కొనసాగుతున్నారు.సీఎం నవీన్ పట్నాయక్ కూడా డబుల్ హ్యాట్రిక్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కానీ ఈసారి ఒడిశాపై కన్నేసిన బీజేపీ.. నవీన్ దూకుడుకు బ్రేక్ వేసింది. పట్నాయక్ ప్రభుత్వ ఆధిపత్యాన్ని దెబ్బతీయాలన్న ఉద్దేశంతోనే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒడిశాలో పనిచేశాయి. కాంటబంజి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నవీక పట్నాయక్ వెనుకంజలో ఉన్నారు.. ఒడిషాలో మొత్తం 147 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా..బీజేపీ అధికారం చేజిక్కించుకునే దిశగా కొనసాగుతోంది.

# లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తీర్పు అస్పష్టం

- మరోమారు సంకీర్ణానికి ఓటేసిన ప్రజలు
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు దక్కని సంపూర్ణ మెజార్టీ
- 246 సీట్ల వద్దే ఆగిన బీజేపీ ప్రయాణం
- మోడీ నాయకత్వంపై అప్పుడే అనుమానాలు
- మెజార్టీ ఎన్‌డీఏ పక్షాల చేతిలో ప్రభుత్వ భవితవ్యం
- ఎన్‌డీఏలో కీలకం కానున్న చంద్రబాబు, నితీశ్ కుమార్



**న్యూఢిల్లీ :** సార్వత్రిక ఎన్నికల ఫలితాలు క్రమంగా వస్తున్నాయి. అనూహ్యంగా ఎగ్జిట్ పోల్స్‌ను తలదన్నేలా కాంగ్రెస్ కూటమి దూసుకు వచ్చింది. 200 సీట్లను అధిగమించింది. ఆ పార్టీ ఇప్పుడు బలమైన విపక్షంగా అవతరించనుంది. అయితే లోక్‌సభ ఎన్నికల పలితాల సరళిని బట్టి అధికారం ఏర్పాటుకు ప్రజలు ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజార్టీని అందించలేదు. దీంతో మరోమారు సంకీర్ణం దిశగా భారత్ అడుగులు పడనున్నాయి. ఈ క్రమంలో బుధవారం ఎన్‌డిఎ పక్షాల సమావేశానికి బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఏర్పాటు చేశారు. చంద్రబాబు తదితరులను ఆహ్వానించారు. ఎన్నికల్లో బిజెపి నేతలు ప్రధాని మోడీ వారణాసి నుంచి, అమిత్ షా గాంధీనగర్ నుంచి మరోమారు విజయం సాధించారు. రాహుల్ గాంధీ వయనాడ్‌తో పాటు, రాయబరేలీలో కూడా ఘన విజయం సాధించారు. కేంద్రమంత్రులు పలువురు విజయం సాధించారు. తెలంగాణలో కిషన్ రెడ్డి సహా మొత్తం బిజెపి 8 సీట్లను కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ ఎక్కడా ఒక్కటంటే ఒక్క సీటును కూడా గెలవలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బిజెపికి సీట్లు పెరిగినా..మ్యాజికి ఫిగర్‌కు చేరుకోలేకపోయింది. గతంలో బిజెపికి సంపూర్ణ మెజార్టీ ఇచ్చిన ప్రజలు ఈ దఫా మ్యాజిక్ ఫిగర్ 272కు దూరంగా ఉంచారు. ఎన్‌డిఎ పక్షాలతో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసేలా తీర్పును కట్టబెట్టారు. ఎన్‌డిఎ పక్షాలు ఇప్పుడు కీలక భూమికను పోషించనున్నాయి. ఇందులో ఎపికి చెందిన చంద్రబాబు, బీహార్‌కు చెందిన నితీశ్ కుమార్ కిలకంగా మారారు. వీరు బేషరతుగా మద్దతు ఇస్తేనే ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడనుంది. మరోవైపు కాంగ్రెస్ కూడా ఎన్‌డిఎలోని పార్టీలను దువ్వే ప్రయత్నాలు చేస్తోంది. అదే జరిగితే కాంగ్రెస్ కూడా ప్రభుత్వ ఏర్పాటులో ముందుండే ఛాన్స్ ఉంది. తాజా ఫలితాలను బట్టి ఎన్‌డి పక్షాలకు 296 సీట్లు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఇండియా కూటమికి 201 సీట్లు, ఇతరులకు 56కు పైగా సీట్లు వచ్చే ఛాన్స్ ఉంది. ఒక్క సీటు గెలిచిన ఎంఐఎం లాంటి వారు కూడా ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటులో కీలకం కాబోతున్నారు. ఈ క్రమంలో మోడీ నాయకత్వంపై అప్పుడే అనుమానాలు మొదలయ్యాయి. బిజెపితో పాటు, ఎన్‌డిఎ పక్షాల్లోనూ మోడీ పట్ల అంత సానుకూలత కనిపించడం లేదు. బిజెపి తమ ప్రధాని అభ్యర్థిని మార్చుకుంటే తప్ప ఎన్‌డిఎ పక్షాలు మద్దతు తెలిపే అవకాశాలు కనిపించడం లేదు. దేశ భవిష్యత్‌ను నిర్దేశిరచే ఎన్నికల పక్రియ ముగిసింది. ఫలితాలూ వచ్చేశాయి.. కానీ, ఇక్కడే పెద్ద ట్విస్ట్ ఇచ్చారు ఓటర్లు. ఎవరికి పూర్తిస్థాయి మెజార్టీ ఇవ్వకపోవడంతో.. మళ్లీ సంకీర్ణ సర్కార్ అనివార్యమైంది. దీంతో అసలు చర్చ ఇప్పుడే ప్రారంభమైంది. ఇంతకాలం మోదీ 3.0 సర్కార్ వస్తుందని అంతా అనుకున్నా.. సీన్ రివర్స్ అయ్యింది. ఎగ్జిట్ పోల్స్ మోదీ నామం జపించినా.. అవన్నీ ఉత్తిదే అని తేలింది. 340, 350, 370, 400 ఇలా ఒక్కో ఎగ్జిట్ పోల్ ఒక్కో నెంబర్ ప్రకటించాయి. కానీ.. ఎగ్జాక్ట్ పోల్స్ వచ్చాక గానీ.. అసలు విషయం బయటపడిరది. ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సంగతి అటుంచితే.. ఎన్డీయే కూటమి మొత్తానికి కలిపి 295 సీట్లు దాటే పరిస్థితి కనిపిస్తలేదు. అదే సమయంలో ఇండియా కూటమి 230 సీట్ల వరకు గెలుచుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ సంగతి ఇలా ఉంచితే.. దేశానికి తదుపరి ప్రధాని ఎవరనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పదేళ్లు అప్రతీహతంగా దేశాన్ని ఏలిన నరేంద్ర మోదీ.. ఇప్పుడు మరోసారి ఆ పదవిని అధిరోహిస్తారా? లేదా? అనేది సందేహాత్మకంగా మారింది. బీజేపీకి మేజిక్ ఫిగర్ సీట్లు రాకపోవడం, ఎన్డీయే కూటమిలో రెండు, మూడు పార్టీల భాగస్వామ్యం కీలకంగా మారింది. వారు మోదీ ప్రధాని అభ్యర్థిత్వాన్ని ఆమోదిస్తారా? అనే సందేహాలు వ్యక్తమవతుండటంతో.. ఈ ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ఎన్డీయే కూటమి 292 స్థానాల్లో మెజార్టీలో కొనసాగుతోంది. దాదాపు ఇవే స్థానాల్లో గెలుపొందే అవకాశం ఉంది. వీలేత్కె తగ్గే ఛాన్స్ కూడా ఉంది కానీ.. పెరిగే ఛాన్స్ అయితే లేదు. ఈ కూటమిలో ఇప్పుడు నితీష్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ.. చంద్రబాబు నేతృత్వం లోని టీడీపీ కీలక పాత్ర పోషించనున్నాయి. ఎందుకంటే.. బీజేపీ సింగిల్‌గా 242 సీట్లలో మాత్రమే మెజార్టీ సాధిం చింది. అంటే ఈ పార్టీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడాలం టే ఇంకా 30 సీట్లు కావాల్సి ఉంటుంది. ఇందులో టీడీపీకి 16 సీట్లు, జేడీయూ 12 సీట్లలో గెలుపొందాయి. ఈ రెండూ పార్టీలకు కలిపి 28 సీట్లు ఉన్నాయి. 292లో ఈ రెండు పార్టీలవే 28 స్థానాలు పోతే.. మిగిలిన 264 సీట్లు ఎన్డీయేకి ఉంటాయి. అంటే మేజిక్ ఫిగర్‌కు 8 సీట్లు తక్కువ అనమాట. అందుకే ఈ రెండు పార్టీలు ఇప్పుడు ఎన్డీయే కూటమిలో కీరోల్ పోషించనున్నాయి. వీరికి జన సేన కూడా తోడు కానుంది. అంతేకాకుండా.. ఎన్డీయే లోని మరికొన్ని చిన్నా చితకా పార్టీలు కూడా మోదీ ప్రధాని అభ్యర్థిత్వంపై అభ్యంతరం తెలిపే అవకాశం ఉంది. ఇంతకాలం ఎన్‌డిఎ పక్షాలకు పెద్దగా విలువ ఇవ్వని మోడీ నాయకత్వాన్ని వీరు అంత సులువుగా అంగీకరిస్తారా అన్నదే ప్రశ్న. వాస్తవానికి ఎన్డీయే కూటమిలోని చాలా పార్టీలు మోదీ ప్రధాని అభ్యర్థిత్వంపై అంతర్గతంగా తీవ్ర అసంతృప్తితో ఉంటూ వస్తున్నాయి. కానీ, ప్రజల్లో ఉన్న పాపులారిటీ కారణంగా.. ఆ అసంతృప్తిని బయటకు చెప్పలేకపోవడం, అధికారాన్ని వదులుకోవడం ఇష్టం లేని కారణంగానూ వెల్లడిరచలేదు. కానీ, ఇప్పుడు పరిస్థితి అలా లేదు. బీజేపీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాడాలంటే కూటమిలో ప్రతి పార్టీ కీలకం కానుంది. అందుకే.. వారు చెప్పినట్లు బీజేపీ వినాల్సిన పరిస్థితి ఏర్పడిరది. పరిస్థితులను చూస్తుంటే మాత్రం ఈసారి మోదీ నాయకత్వాన్ని తీవ్ర వ్యతిరేకత ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. కూటమిలోని ఆయా పార్టీలు మోదీ ప్రధాని అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా ప్రధాని పదవిపై ఎప్పటి నుంచో కన్నేసిన.. జేడీయూ నేత నితీష్ కుమార్ ఈ విషయంలో ముందుంటారనే చర్చ నడుస్తోంది. అయనే కాదు.. మిగతా పార్టీలు కూడా మోదీకి బదులుగా మరొకరి పేరును ప్రతిపాదించాలని కోరే ఛాన్స్ ఉంది. ఈ కారణంగానే.. ఇప్పుడు దేశ తదుపరి ప్రధాని ఎవరు అనే సందేహం బలంగా వినిపిస్తోంది. ఈ అవకాశాన్ని వినియోగించు కుని.. ఎన్డీయే కూటమిలోని మోదీ వ్యతిరేకులంతా ఏకమవుతారా? లేక ఎలాగైతేనేం తమ ప్రభుత్వం ఏర్పడితే చాలు అని మోదీకే జై కొడతారా? అనేది ఆసక్తిగా మారింది. ఈ వ్యవహారం తేలాలంటే ఒకటి రెండ్రోజులు ఎదురు చూడాల్సిందే. మరోవైపు కాంగ్రెస్ కూడా ఎన్‌డిఎ పక్షాలకు గాలం వేసే అవకాశం లేకపోలేదు. పూర్తిస్థాయి ఫలితాలు వచ్చిన తరవాతనే అసలు రాజకీయం మొదలు కానుంది.



## ఫలితాలతో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

- భారీ నష్టాల్లో కొనసాగిన సెన్సెక్స్, నిఫ్టీ
- ఒక్కరోజే రూ. 26 లక్షల కోట్ల సంపద ఆవిరి
- భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు

**ముంబై :** ఎగ్జిట్ పోల్స్‌కు భిన్నంగా లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే, ఇండి యా కూటమిల మధ్య హోరాహోరీ పోరుతో సోమవారం స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ఎగ్జిట్ పోల్స్‌తో దూసకుపోయిన మార్కెట్లు ఇప్పుడు ధమాల్ మన్నాయి. సెన్సెక్స్, నిఫ్టీలు తీవ్ర ఒడిదుడుకులతో సాగుతూ ఇన్వెస్టర్లు భారీ నష్టాలు మిగిల్చాయి. అంచనాలకు విరుద్ధంగా ఎన్డీయే, ఇండియా కూటముల మధ్య భీకర పోరు సాగుతుండటం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది. మదు పరుల ఊగిసలాట మధ్య మార్కెట్‌లో అమ్మకా లు వెల్లువెత్తాయి. బీఎస్ఈ సెన్సెక్స్ ప్రస్తుతం 5000 పాయింట్లుపైగా కుప్పకూలింది. పలు కంపెనీల షేర్లు భారీగా నష్టపోయాయి. స్టాక్ మార్కెట్ల పతనంతో ఒక్కరోజే రూ.26 లక్షల కోట్ల విలువైన సంపద ఆవిరైంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల మధ్య స్టాక్ మార్కెట్‌లో భారీ సందడి నెలకొంది. దీంతో స్టాక్ మార్కెట్ లో రికార్డు పతనం ప్రభావం బంగారం, వెండి ధరలపై కనిపించింది. స్టాక్ మార్కెట్‌లో గందరగోళం ఏర్పడిన తర్వాత పెట్టుబడిదారు లు సురక్షితమైన పెట్టుబడిగా బంగారాన్ని ఎంచుకున్నారు. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. ఈ క్రమం లో ఈరోజు ఫ్యూచర్స్ మార్కెట్‌లో బంగారం ధర దాదాపు రూ.500 పెరిగింది. దీంతో ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,950గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.73,020కి పెరిగింది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.72,870కి చేరుకోగా, 22 క్యారెట్ల పసిడి ధర రూ. 66,800కి చేరింది. మరోవైపు వెండి రేటు కూడా 500 రూపాయలు పెరిగింది. దీంతో నేడు ఢిల్లీలో కిలో వెండి రేటు రూ.94,000కు చేరుకుంది. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ. 98500, ముంబైలో కిలో వెండి ధర రూ. 94,000, చెన్నైలో కిలో వెండి ధర రూ. 98500, కోల్‌కతాలో కిలో వెండి ధర రూ. 94000, కేరళలో కిలో వెండి ధర రూ. 98,500కు చేరింది. అంతర్జాతీయ పరిస్థితు లు, అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ ఆధారంగా బంగారం ధర ప్రతిరోజూ నిర్ణయించ బడుతుంది. అందుకు తగ్గట్టుగానే గత కొన్ని నెలలుగా బంగారం ధరల్లో మార్పు కనిపిస్తోంది. చైనా, రష్యా, సహా పలు దేశాలు డాలర్ల బదులు బంగారా న్ని కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోవడం వల్ల బంగారం ధర పెరుగుతూ ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరోవైపు బంగారం ధర పెరగడంతో మధ్యతరగతి, నగల వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.



## అన్నగా గర్వంగా ఉంది

- నీ కలల్ని నెరవేర్చుకున్నావు
- ఎక్కడ నెగ్గాలో.. ఎక్కడ తగ్గాలో తెలుసు
- ప్రజల సంక్షేమం వైపు నిన్ను నడిపిస్తోంది
- పవన్‌కు ఎక్స్ వేదికగా చిరు విషెస్

**అమరావతి, ప్రజానావ :** ఒక అన్నగా చాలా గర్వంగా ఉందని మెగాస్టార్ చిరంజీవి జన సేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి ట్వీట్ చేశారు. పవన్ కళ్యాణ్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో పిఠా పురం నుంచి పోటీ చేసిన ఆయన 70 వేలకు పైగా ఓట్లతో గెలుపొం దారు. దీంతో ఈసారి పిఠాపు రం నుంచి మెజారిటీతో గెలిచి మొదటిసారి అసెంబ్లీలో అడుగు పెట్టబోతు న్నారు. దీంతో ఆయన గెలుపుపై చిరంజీవి స్పందిస్తూ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా శు భాకాంక్షలు తెలిజజేశారు. 'డియర్ కళ్యాణ్ బాబు.. ఎక్కడ నెగ్గాలో, ఎక్కడ తగ్గాలో తెలిసిన నిన్ను, తగ్గావని ఎవరు అనుకు న్నా అది ప్రజలని నెగ్గించటానికే అని నిరూపిం చిన నిన్ను చూస్తుంటే ఒక అన్నగా గర్వంగా వుంది. నువ్వు గేమ్ చేంజర్‌వి మాత్రమే కాదు, మ్యాన్ ఆఫ్ మ్యాచ్‌వి కూడా అని అందరూ ని న్ను కొనియాడుతుంటే నా హృదయం ఉ ప్పొం గుతోంది. నీ కృషి, నీ త్యాగం, నీ ధ్యేయం, నీ సత్యం జనం కోసమే ఈ అద్భు తమైన ప్రజా తీర్పు, రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రజల సంక్షేమం కోసం, అలాగే నీ కలల్ని, నువ్వేర్పరుచుకున్న లక్ష్యాల్ని నిజం చేసే దిశలో నిన్ను నడిపిస్తాయని ఆకాంక్షిస్తూ, ఆశీర్వది స్తూ, శుభాభినందనలు. నీవు ప్రారంభించే ఈ కొత్త అధ్యాయంలో నీకు శుభం కలగాలని అంటూ' చిరంజీవి ట్వీట్ చేశారు.

### చంద్రబాబుకు విషెస్..

ఏపీలో కూటమి విజయం సాధించడంతో చంద్రబాబుకు ప్రత్యేకంగా విషెస్ తెలిపారు చిరంజీవి. ఈ క్రమంలో ఎక్స్ లో ఇలా రాసు కొచ్చారు చిరంజీవి. ప్రియమైన చంద్రబాబు నాయుడు గారికి , చరిత్రలో అరుదైన విజయాన్ని అందుకున్న మీకు ముందుగా శుభాకాంక్షలు, అభినందనలు. ఈ మహత్తర విజయం, మీ మీద ప్రజలకు వున్న నమ్మకానికి, మీ నాయకత్వ పటిమకు, రాష్ట్రానికి గత వైభవం తిరిగి తేగలిగిన మీ దక్షతకు నిదర్శనం. రాజకీయ దురంధరులైన మీ మీద, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ గారి మీద ప్రజలు కనపరచిన విశ్వాసాన్ని సంపూర్ణంగా నిలబెట్టుకొని, రాజధాని లేని, గాయపడిన రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టి నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతారని ఆశిస్తున్నాను అంటూ రాసుకొచ్చారు చిరంజీవి.

# వైసీపీ ఓటమికి కారణాలు ఇవే..!

- సంక్షేమం తప్ప అభివృద్ధి ఏది..?
- రెడ్లలో తీవ్ర అసంతృప్తి
- రాజధాని లేకపోవడం మైనస్
- చంద్రబాబు, పవన్‌ను వ్యక్తిగతంగా అవమానించడం
- వలంటరీ వ్యవస్థతో కేడర్ డీలా



**విజయవాడ, ప్రజానావ :** వైసీపీకి ఘోరమైన దెబ్బ పడింది. ఇప్పటి వరకు వైసీపీ చరిత్రలోని లేని విధంగా దారు-ణమైన ఓటమిని మూటగట్టుకుంది. గత ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీ సీట్లతో అధికారాన్ని సింగిల్ గా చేజిక్కించుకున్న వైసీపీ.. ఈ ఎన్నికల్లో మాత్రం కనీవినీ ఎరగని రీతిలో ఓటమి పాలైంది. ఓటమి అంటే అది మా మూలు ఓటమి కాదు.. ఇంత దారుణంగా ప్రజలు ఇప్ప టి వరకు ఏ అధికార పార్టీని వ్యతిరేకించలేదేమో. అంత ఘోరంగా ఓడిపోయింది వైసీపీ. కనీసం ప్రతిపక్ష హెూదా కూడా దక్కలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవ చ్చు. మరి వైసీపీని ఇంత దారుణంగా ప్రజలు వ్యతిరేకిం చడానికి కారణాలు ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం.

### సంక్షేమమే.. అభివృద్ధి లేదు..

జగన్ ఐదేండ్ల పాలనలో చూసుకుంటే ఎక్కువగా సంక్షే మం మీదనే దృష్టి పెట్టారు. అంతే తప్ప అభివృద్ధిని ఎక్కడా చూపించలేకపోయారు. పైగా ఏపీకి రాజధాని లేకుండా చేశాడనే అపవాదును కూడా మూటగట్టు కున్నారు. సంక్షేమ పథకాలతో ప్రజల అకౌంట్లలో నేరుగా డబ్బులు వేస్తే వాళ్లు ఓట్లేస్తారని అనుకోవడం అవివేకమే అవుతుంది. అభివృద్ధి లేకుండా కేవలం సంక్షేమమే అంటే ఎవరూ పట్టించుకోరు. అందుకే జగన్ ఓటమిలో ఇది కీలక పాత్ర పోషించింది.

### చంద్రబాబు, పవన్‌కు అవమానాలు..

వైసీపీ హయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ కు దారు-ణమైన అవమానాలు జరిగాయి. అవి ప్రజల్లో వారికి సానుభూతిని బాగా పెంచాయి. మరీ ముఖ్యంగా చంద్ర బాబు సతీమణి భువనేశ్వరిని అసెంబ్లీ సాక్షిగా అవమా నించడం, పవన్ కల్యాణ్ ను పదే పదే మూడు పెళ్లిళ్లు అంటూ వైసీపీ మంత్రులు, నేతలు సెటైర్లు వేయడం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను తీసుకువచ్చింది. అందుకే ఈ ఎన్నికల్లో వైసీపీకి ఆ ఎఫెక్ట్ పడింది.

### రాజధాని లేకపోవడం..

ఏపీలో ప్రధానంగా రాజధాని చుట్టే ఈ ఐదేండ్లు రాజకీ యాలు నడిచాయి. చంద్రబాబు అమరావతిని రాజధాని చేస్తే.. జగన్ దాన్ని రద్దు చేయడం తీవ్ర విమర్శలకు తావు తీసింది. అంతే కాకుండా మూడు రాజధానులు అంటూ చట్టం చేయడం.. అది కోర్టులో నిలబడకపో వడంతో.. అసలు ఏపీకి రాజధాని అనేది లేకుండా జగనే చేశాడు అని ప్రతిపక్షాలు బలంగా ప్రచారం చేశాయి. ప్రజల్లో ఇది బాగా ప్రభావం చూపించి చివరకు జగన్ ఓటమికి కారణం అయింది.

### రెడ్లలో అసంతృప్తి..

ఏపీలో మద్యం షాపులను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవ డం వల్ల ఒక సామాజిక వర్గం తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతే కాకుండా వైసీపీకి మొదటి నుంచి అండ గా ఉంటున్న రెడ్డి సామాజిక వర్గాన్ని ఇబ్బంది పెట్టాడు జగన్. మూడు రాజధానుల పేరుతో రియల్ ఎస్టేట్‌ను పడగొట్టాడు. దాంతో రెడ్డి సామాజిక వర్గం తీవ్రంగా జగన్‌ను వ్యతిరేకించింది. అంతే కాకుండా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల నినా దం అందుకుని పార్టీలో, ప్రభుత్వంలో రెడ్ల ప్రాధాన్యతను తగ్గించడంతో వారంతా వ్యతిరేకంగా మారారు.

### కేడర్‌లో ఆగ్రహం..

జగన్ అంటే చాలా మంది కేడర్ కు పిచ్చి ఉండేది. ఒక ప్పుడు జగన్ కోసం టీడీపీ నేతలతో కొట్లాడి తలలు పగల గొట్టుకున్న కరుడుగట్టిన వైసీపీ కార్యకర్తలు ఎంతో మంది ఉన్నారు. అయితే జగన్ ఒకసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేడర్ ను అస్సలు పట్టించుకోలేదు. వలంటరీ వ్యవస్థను తీసుకొచ్చి కేడర్ ను నిరుగార్చారు. గ్రామాల్లో వైసీపీ కార్యకర్తల్లో ఇది తీవ్రంగా వ్యతిరేకతను తీసుకొ చ్చింది. దాంతో వారంతా ఈ సారి గట్టిగా పోరాడలేదు. అందుకే ఈ ఎన్నికల్లో వైసీపీకి దారుణమైన దెబ్బ పడింది.

# పదవులు శాశ్వతం కాదు

- ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం
- ఓటమిపై జగన్ భావోద్వేగం
- ఐదేళ్లు తప్ప మొత్తం ప్రతిపక్షంలో ఉన్నా
- ఐదేండ్లుగా పేదవాళ్లకు అండగా ఉన్నాం
- ఏం జరిగిందో అర్థం కావట్లేదు
- ఏ ప్రభుత్వం చేయని పనులు చేశాం
- మేనిఫెస్టో హామీలు 99 శాతం పూర్తి
- కన్నీళ్లు ఆపుకుంటూ మాట్లాడిన సీఎం
- ముఖ్యమంత్రి పదవికి రాజీనామా



**తాడేపల్లి, ప్రజానావ :** ఏపీ సార్వత్రిక ఫలితాలు ఆశ్చర్యక రంగా ఉన్నాయని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ఏపీ ఫలితాలపై మంగళవారం ఆయన తాడేప ల్లి కార్యాలయంలో మీడియాలో మాట్లాడారు. ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రజల కోసం ఎంతో తాపత్రయపడ్డామని వెల్లడించారు. ఎంతో చేయాలని అనుకున్నామని చెప్పా రు. ఎంత మంచి పని చేసిన కూడా ఏమెందో తెలి యడం లేదన్నారు. ప్రజల కష్టాలే తన కష్టాలుగా బావించానని పేర్కొన్నారు. హామీ ఇచ్చిన అన్ని సంక్షేమ పథకాలు అందించామన్నారు. గతంలో ఎప్పుడూ జరగని పని చేశామన్నారు. అవ్వాతాతలు చూపిన ఆప్యాయత ఏమైందో తెలియడం లేదని భావోద్వేగానికి గురయ్యారు. అక్కా చెల్లెళ్ల అప్యాయత ఏమైందో అర్థం కావడం లేదన్నారు. అరకోటి రైతుల ప్రేమ ఏమైందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉన్నామన్నారు. అక్కా చెల్లెళ్ల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం అందించామని వెల్లడించారు. అమ్మఒడితో కోటి 53 లక్షల మందికి మంచి చేశామన్నారు. ఆటోలు నడుపుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనమిత్ర పథకం తీసుకువచ్చామన్నారు. కోట్ల మందికి మంచి చేసిన వారి ప్రేమ దక్కలేదన్నారు. తాము గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చామని తెలిపారు. ఎప్పుడూ చూడని విధంగా సచివాలయంలో వాలంటీర్ల వ్యవస్థ తీసుకువచ్చామని గుర్తు చేశారు. ప్రజల తీర్పును సంతోషంగా తీసుకుంటాం అంటూ తెలిపారు. అన్ని రంగాల్లో మార్పు తీసుకువచ్చి పేదవాడికి అండగా ఉన్నామని, తాము అధికారంలోకి వచ్చన తర్వాత రాష్ట్రంలో ఏం జరిగిందో ఆ దేవునికి తెలుసని ఓటమిపై ఉద్వేగంతో మాట్లాడారు. సామాజిక న్యాయం అంటే ఇదని ప్రపంచానికి చూపించామన్నారు.

### ప్రజలకు ఎప్పుడూ తోడుగా ఉంటాం..

ప్రజల తీర్పు తీసుకుంటామని, కానీ, మంచి చేయడా నికి మాత్రం ఎప్పుడూ ప్రజలకు తోడుగా ఉంటామని స్పష్టం చేశారు. పేదవాడికి అండగా ఉండే విషయంలో వారికి ఎప్పుడూ తోడుగా ఉ ంటామని, తమ గళం వినిపిస్తూ వారికి అండగా నిలుస్తామని చెప్పారు. పెద్ద పెద్ద వాళ్ల కూటమి ఇది. ఢిల్లీని శాసించే వారి కూటమి ఇది.. ఈ కూటమిలో ఉన్న బీజేపీకి, టీడీపీకి, పవన్ కల్యాణ్‌కు, వారి గొప్ప విజయానికి అభినందనలు తెలి యజేశారు. తన ప్రతి కష్టంలో తోడుగా, అండగా నిలబ డిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు, వాలంటీర్‌కు, ప్రతి ఇంట్లో నుంచి వచ్చిన స్టార్ క్యాంపెయినర్‌కు అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు తప్ప, తన రాజకీయ జీవితమం తా ప్రతిపక్షంలో గడిపానని, రాజకీయ జీవితంలో ఎవరూ చూడని కష్టాలను భరించానని ఎమోషనల్ అయ్యారు. ఇప్పుడు అంతకన్నా ఏమన్నా ఎక్కువ కష్టాలు పెట్టినా, భరించేందుకు సిద్ధంగా ఉ న్నానని అన్నారు.

### సీఎం పదవికి రాజీనామా

ముఖ్యమంత్రి పదవికి జగన్‌మోహన్ రెడ్డి రాజీనామా చేశారు. విజయవాడ రాజ్‌భవన్‌లోని గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు తన రాజీనామా లేఖను పంపారు. ఈ ఫలితా ల్లో కూటమి విజయ ఢంకా మోగించడంతో ముఖ్యమం త్రి పదవి నుంచి తప్పుకుంటు గవర్నమెంట్‌లోకి వచ్చిన వారికి అభినందనలు తెలియజేశారు జగన్



# చంద్రబాబు ఇంట సంబురాలు

### కేక్ కట్ చేసిన మనవడు

**హైదరాబాద్, ప్రజానావ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. టీడీపీ కూటమి ఏపీలో క్లీన్ స్వీప్ చేసింది. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల శ్రేణులు విజయోత్సవ సంబురాలు చేసుకుంటున్నారు. ఏపీకి కాబోయేసీఎం నారా చంద్రబాబు నాయుడు తన ఇంట్లో విక్టరీ సెలబ్రేషన్స్ చేసుకున్నారు. కుటుంబ సభ్యుల నడుమ కేక్ కట్ చేసి సంబురాలు జరుపు కున్నారు. నారా, నందమూరి కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నారా చంద్రబాబు నాయుడు మనవడు దేవాన్ష్ కేక్ కట్ చేసి.. తాతకు, బంధువులకు కేక్ తినిపించారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## 9న చంద్రబాబు ప్రమాణ స్వీకారం

- అమరావతిలోనే ఏర్పాట్లు
- డిప్యూటీ సీఎంగా పవన్..?

**మంగళగిరి, ప్రజానావ :** ఏపీలో కూటమి భారీ విజయం సాధించింది. కనీ వినీ ఎరగని రీతిలో కూటమి అధికారంలోకి వచ్చింది. వైసీపీకి ప్రతి పక్ష హెూదా కూడా లేకుండా చేసి.. బంపర్ మెజార్టీని టీడీపీ కూటమి సొంతం చేసుకుంది. ఈ క్రమంలోనే చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారానికి అన్నీ రెడీ అయిపోతున్నాయి. ఈ నెల 9న అమరావతిలోనే చంద్రబాబు ప్రమాణ స్వీకా ర కార్యక్రమం ఉంటుందని టీడీపీ శ్రేణులు చెబు తున్నారు. మంగళవారం రాత్రి పవన్ కల్యాణ్ తో చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ భేటీలో ప్రభుత్వ ఏర్పాటుతో పాటు తొలి విడతలో ఎవరెవరిని మంత్రివర్గంలోకి తీసుకోవాలనేదానిపై చర్చించా రు. అంతేకాకుండా కేంద్రంలో ఎన్డీయే కూటమికి మద్దతు తెలపడంపై కూడా చర్చించారు. అయితే ఇప్పుడు జనసేన నుంచి బలమైన డిమాండ్ వస్తోంది. పవన్ కల్యాణ్ ఎక్కడకు వెళ్లినా సీఎం సీఎం అంటూ జనసైనికులు నినాదాలు చేస్తున్నా రు. ఈ క్రమంలోనే పవన్ కల్యాణ్ కు డిప్యూటీ సీఎం పదవి అయినా ఇస్తారేమో అని అంతా ఆశిస్తున్నారు. దానిపై ఇంకా చర్చలు జరగాల్సి ఉంది. అప్పట్లో లోకేష్ మాట్లాడుతూ పవన్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వడంపై టీడీపీ నిర్ణయం తీసుకుంటుంది అని చెప్పారు. కాబట్టి ఇప్పుడు పవన్ కు ఏ పదవి వస్తుందో చూడాలి.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్



**సిరిసిల్ల, ప్రజానావ:** ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని, అనవసరంగా రోడ్లపైకి వచ్చి ధర్నాలు.. రాస్తారోకోలు చేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. సోమవారం గంభీరావుపేట మండలం గోరంట్ల గ్రామానికి చెందిన గొల్లపల్లి ఎల్లయ్య అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన బంధువులు పోలీసులు పరిహారం ఇప్పించాలంటూ స్థానిక బస్టాండ్ వద్ద ఆందోళన చేశారు. ప్రజా రవాణాకు ఇబ్బంది కలిగిస్తూ ఆందోళన చేసిన కుమిరిశెట్టి మహేందర్, మెండే సుమన్, అలివేలి మురళి, శనిగరపు ముత్తయ్య, అలివెలి లక్ష్మయ్య, దండవేని మురళి అనే ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అలాగే వీర్నపల్లి మండలం బాబాయ్ చెరువు తండాకి చెందిన మమత అనే మహిళ ఆత్మహత్య చేసుకోగా, ఆమె కుటుంబ సభ్యులు మమత మరణానికి గోలియనాయక్ తండాకు చెందిన సతీష్ అనే వ్యక్తి కారణమంటూ ఆయన ఇంటిపై దాడికి దిగారు. ఈ ఘటనలో 10 మందిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇదే ఘటనలో రోడ్డుకు ఆందోళనకు దిగిన మరో ఐదుగురిపైనా కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. జిల్లాలో వివిధ సందర్భాల్లో ఇలా తొమ్మిది కేసుల్లో 52 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్పీ వివరించారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని రోడ్ల మీదకు వచ్చి సామాన్య ప్రజానీకానికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.



## పిడుగుపాటుకు వరిగడ్డి కట్టలు దగ్ధం

**సారంగాపూర్, ప్రజానావ:** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం యాకర్పెల్లి గ్రామంలో మంగళవారం పిడుగు పాటుతో వరిగడ్డి కట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ పట్టణానికి చెందిన పారిశ్రామికవేత్త పడిగెల సత్యనారాయణ కేథర్నాథ్‌లకు చెందిన వరి గడ్డి కట్టలు పిడుగు పడి దగ్ధమైనట్లు చెప్పారు. స్థానికులు మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా అప్పటికే అవి కాలి బూడిదైనట్లు పేర్కొన్నారు.

# బండిదే గెలుపు

- భారీ మెజార్టీతో గెలిచిన బీజేపీ సిట్టింగ్ ఎంపీ
- ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియ



**కరీంనగర్ బ్యూరో, ప్రజానావ:** కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. 2, 25,209 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పై గెలుపొందారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజీలో బండి సంజయ్ కుమార్ కు గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి అందజేశారు. ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజీలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా సజావుగా ముగిసింది. మంగళవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. మొదట బ్యాలెట్ ఓట్లను బండిల్స్ గా చేశారు. ఆ తర్వాత ఓట్లను లెక్కించారు. ఎనిమిదిన్నర గంటల నుంచి ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించారు. వేరువేరుగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన కౌంటింగ్ హాల్లో ఓట్లను లెక్కించారు. ఉదయమే ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ హాళ్లను జిల్లా కలెక్టర్ సందర్శించి అధికారులకు తగిన సూచనలు సలహాలు చేశారు. ప్రతి రౌండ్ రౌండ్ కు ఆయా నియోజకవర్గాల ఏఆర్వోలు ఫలితాలను ప్రకటించారు. ఈ మేరకు ఎంకోర్ సాఫ్ట్‌వేర్‌లో ఎప్పటికప్పుడు సిబ్బంది నమోదు చేశారు. ఫస్ట్ రౌండ్ నుంచే బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ తన ఆధిక్యతను ప్రదర్శించారు. ప్రతి రౌండ్ రౌండ్ కు ఆదిక్యత పెరుగుతూ వచ్చింది. ఫస్ట్ రౌండ్లో బండి సంజయ్ కుమార్ కు 28, 184 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావుకు 15,716 ఓట్లు వచ్చాయి. బీఆర్ ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు 14, 216 ఓట్లు వచ్చాయి. ఫస్ట్ రౌండ్ లోనే బండి సంజయ్ కు కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పై 12,468 ఓట్ల మెజార్టీ సాధించారు. బండి సంజయ్ కు ఒకటో రౌండ్ నుంచి 24 వరకు ప్రతి రౌండ్‌లో మెజార్టీ పెరుగుతూ వచ్చింది. కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేశారు. కౌంటింగ్ సజావుగా ప్రశాంతంగా సాగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియను తరచూ పరిశీలిస్తూ వేగవంతం చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సందర్భంగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా కలెక్టర్ ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. దీంతో కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సజావుగా సాగింది. బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కు మొత్తం ఓట్లు 5,85,116 వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావ్ కు 3,59, 907 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు 2,82,163 ఓట్లు వచ్చాయి. బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ అభ్యర్థి పై 2.25,209 ఓట్ల మెజారిటీతో భారీ విజయం సాధించారు. కౌంటింగ్ నేపథ్యంలో పోలీసులు పటిష్టమైన భద్రత కల్పించారు. సీపీ అభిషేక్ మోహంతి కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించి పోలీసులకు తగిన సూచనలు చేశారు. పాసులు ఉన్న వారిని లోనికి అనుమతించారు. జిల్లా కలెక్టర్ సారథ్యంలో జిల్లా యంత్రాంగం కౌంటింగ్ ప్రశాంతంగా సాగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నది. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా, కౌంటింగ్ అబ్జర్వర్ జి నజ్మా, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు రాజేశ్వర్, రామ్మూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ పంపిస్తానని మోసం చేసిన వారిపై కేసు

**జగిత్యాల టౌన్ :** ఉపాధి నిమిత్తం విదేశాలకు పంపిస్తామని బాధితుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం సారంగాపూర్ మండలానికి చెందిన కాముని గంగాధర్, జున్ను ప్రసాద్ లు విజేత మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ ద్వారా ఇజ్రాయిల్ దేశంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని బాధితులకు ఆశ చూపారు. నెలకు సుమారు లక్ష రూపాయల జీతం ఉంటుందని చెప్పడంతో నమ్మిన 6 గురు బాధితులు ఒక్కొక్కరు 6 లక్షల రూపాయల చొప్పున 36 లక్షలు ముట్ట చెప్పారు. నెలలు గడిచిన ఇజ్రాయిల్ పంపించకపోవడం డబ్బులు అడిగితే ముఖం చాటేయడంతో మోసపోయమని గ్రహించిన బాధితుల్లో ఒకరైన రాఘవపట్నం కు చెందిన పూరెల్ల సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల్లో ఒకరైన కాముని గంగాధర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు . మోసానికి పాల్పడ్డ మరొక వ్యక్తి జున్ను ప్రసాద్ పరారీలో ఉన్నాడని సీఐ తెలిపారు.



## అత్యాచార కేసులో 10 ఏళ్ళు జైలు శిక్ష

**ఆసిఫాబాద్ :** అత్యాచార కేసులో నిందితుడికి 10 ఏళ్ళు జైలు శిక్ష రూ. 6, 500 రూపాయల జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ మంగళవారం తీర్పు ఇచ్చారు. రెబ్బెన సీఐ చిట్టిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. రెబ్బెన మండలం రోల్లప్పహాడ్ గ్రామానికి చెందిన రెబ్బన సుధాకర్ గోపాల్ నగర్ తాండూర్ మండలానికి చెందిన ఒక మహిళను పెళ్లి చేసుకుంటానని చెప్పి శారీరకంగా లొంగదీసుకు న్నాడు. ఆ అమ్మాయి కుటుంబ సభ్యులు పెళ్లి చేసుకోవాలని రెబ్బెన సుధాకర్ ని అడగగా అతను నిరాకరిం చడంతో సదరు మహిళా 05.03.2020లో రెబ్బెన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. నిందితుడిని అరెస్ట్ చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా, నేరం రుజువు కావడంతో రెబ్బెన సుధాకర్ కు 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 6,500 రూపాయలు జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత డీఎస్పీ సదయ్య,రెబ్బెన సీఐ, ఎస్ఐలను జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అభినందించారు.



బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జీ కిషన్ రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో రెండవ సారి ఘన విజయం సాధించిన సందర్భంగా కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి కన్నె ఉమా రమేష్ యాదవ్, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు కన్నె రమేష్ యాదవ్ డివిజన్ నాయకులు కార్యకర్తలు, ప్రజలతో కలిసి స్వీట్లు పంచుతు సంబరాలు చేసుకున్నారు. డివిజన్ నుండి కిషన్ రెడ్డి గెలుపు కోసం కష్ట పడ్డ ప్రతి ఒక్కరికి, మంచి మెజారిటీ అందించిన ప్రజలకి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.





## ప్రభోదయం

(మిత్రాజీ)

ఫలితాలు రాక మానవు
ప్రజాధ్యేయం ఫలించక తప్పదు
గెల్పోటములు సర్వ సామన్యం
ప్రజారంజక పరిపాలనే
పరమ ధ్యేయం



– మిత్రాజీ
(ప్రభాకర్‌రావు గుండవరం, అత్వెల్లి, మేడ్చల్ )
ఫోన్ నం. 9949267638

### వయనాడ్, రాయ్‌బరేలీలో
# రాహుల్ విజయం



**హైదరాబాద్, ప్రజానావ :** ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో రాయ్‌బరేలీ, వయనాడ్ లోక్‌సభ స్థానాల నుంచి పోటీ చేసి ఘన విజయం సాధించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కొత్త సమస్య వచ్చి పడింది. రెండు స్థానాల్లోనూ ఇప్పుడు భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఏ స్థానాన్ని ఉంచుకోవాలి, ఏ స్థానాన్ని వదులుకోవాలి అనే సందిగ్ధంలో రాహుల్ పడ్డారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేథీ, కేరళలోని వయనాడ్ నుంచి రాహుల్ గాంధీ పోటీ చేయగా.. అమేథీలో ఓటమి పాలయ్యారు. దీంతో వయనాడ్‌లో గెలవడంతో ఎంపీగా కొనసాగారు. అయితే ఈసారి అలాంటి పరిస్థితి కాకుండా రెండు స్థానాల్లో విజయం దక్కింది. దీంతో కొత్త చిక్కు వచ్చి పడింది. రాయ్‌బరేలీ స్థానాన్ని వదులుకుందాం అంటే.. అది కాంగ్రెస్ పార్టీకి కొన్నేళ్లుగా కంచుకోటలా ఉంది. అంతేకాకుండా తన తల్లి సోనియా గాంధీ వరుసగా గెలుస్తున్న సీటు కాబట్టి కొంత సెంటిమెంట్ కూడా ఉంటుంది. అదే సమయంలో వయనాడ్ నియోజకవర్గాన్ని వదులుకుందామనుకుంటే.. 2019 లో అమేథీలో ఓడిపోయినా.. వయనాడ్ ఓటర్లు రాహుల్ గాంధీని భారీ మెజార్టీతో లోక్‌సభకు పంపించారు. దీంతో వయనాడ్, రాయ్‌బరేలీ 2 స్థానాలు ఇప్పుడు రాహుల్ గాంధీకి ఎంతో కీలకంగా మారాయి. ప్రస్తుత ఎన్నికల్లో రాయ్‌బరేలీలో బీజేపీ నేత దినేశ్ ప్రతాప్ సింగ్‌పై 3.88 లక్షల ఓట్ల మెజార్టీతో రాహుల్ గెలిచారు. 2019 లో ఇదే స్థానంలో సోనియా గాంధీ సాధించిన మెజార్టీని రాహుల్ గాంధీ దాటేయడం విశేషం. ఇక ప్రస్తుతం రాహుల్ గాంధీ సిట్టింగ్ స్థానమైన కేరళలోని వయనాడ్‌లో వరుసగా రెండోసారి జయకేతనం ఎగుర వేశారు. సీపీఐ అభ్యర్థి అనీ రాజాపై 3.64 లక్షల ఓట్ల తేడాతో గెలుపొందారు. బీజేపీ తరఫున పోటీ చేసిన కె.సురేంద్రన్ మూడో స్థానానికే పరిమితం అయ్యారు. అయితే తాజాగా ఎన్నికల ఫలితాల వెల్లడి తర్వాత కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ క్రమంలోనే రాయ్‌బరేలీ, వయనాడ్ నియోజకవర్గాల్లో ఏ స్థానాన్ని ఉంచుకుంటారు.. ఏ స్థానాన్ని వదులుకుంటారు అనే ప్రశ్నను ఓ రిపోర్టర్ రాహుల్ గాంధీకి సంధించారు.

### కడప ఎంపీ స్థానంలో
# అవినాశ్ రెడ్డి విన్నర్




**కడప, ప్రజానావ :** ఏపీ ఎన్నికల్లో అందరి దృష్టిని ఆకర్షించిన నియోజకవర్గాల్లో కడప లోక్ సభ స్థానం ఒకటి. సిట్టింగ్ వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి... వివేకా హత్యారోపణలు ఎదుర్కోవడం, ఆయనపై షర్మిల, సునీతారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శల దాడి చేయడం వంటి కారణాలతో కడప ఎంపీ స్థానంపై ఆసక్తి నెలకొంది. కడప ఎంపీ స్థానానికి సంబంధించి ఇవాళ ఓటర్ల తీర్పు వెలువడింది. నేడు జరిగిన కౌంటింగ్ లో అవినాశ్ రెడ్డి విజేతగా నిలిచారు. ఆయన 62,695 ఓట్ల తేడాతో తన సమీప టీడీపీ అభ్యర్థి భూపేశ్ రెడ్డిపై విజయం సాధించారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల మూడోస్థానంతో సరిపెట్టుకున్నారు. ఆమెకు 41,039 ఓట్లు వచ్చాయి. మరోసారి కడప ఎంపీగా నెగ్గిన అవినాశ్ రెడ్డికి 6,05,143 ఓట్లు రాగా... రెండోస్థానంలో ఉన్న టీడీపీ అభ్యర్థి భూపేశ్ రెడ్డికి 5,42,448 ఓట్లు లభించాయి.

# నిరాశ చెందాల్సిన పని లేదు : హరీశ్ రావు



**హైదరాబాద్, ప్రజానావ :** 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 17 లోక్ సభ స్థానాల్లో బరిలోకి దిగిన బీఆర్ఎస్..కనీసం ఒక్క చోటు గెలవకుండా ఎన్నికల పోరులో పూర్తిగా చేతులెత్తేసింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 10 సంవత్సరాల పాటు అధికారంలో కొనసాగిన బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లోనైనా 38 సీట్లు సాధించి ప్రతిపక్ష హోదా దక్కించుకున్న బీఆర్ఎస్.. లోక్ సభ ఎన్నికల్లో ఒక్కస్థానంలో కూడా ఖాతా తెరవకుండా మూడవ స్థానంలో నిలిచింది. టిఆర్ఎస్ పార్టీ పోటీ చేసిన అన్ని పార్లమెంట్ స్థానాల్లో మూడో స్థానంలోనే నిలవడం గమనార్హం. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఓటమిపై మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీష్ రావు స్పందించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజం. 24ఏళ్ల చరిత్రలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నో ఒడిదుడుకులను చూసింది. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడింది. ఎంపీ ఎన్నికల ఫలితాలతో నిరాశ చెందాల్సిన పని లేదు. లక్షల మంది కార్యకర్తల ఆశీస్సులు, అభిమానంతో తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రధాన ప్రతిపక్ష పార్టీ హోదా లో నిరంతరం శ్రమిస్తాం. కాంగ్రెస్, బిజెపి ఎన్నికల హామీలు అమలు చేసేలా నిలదీస్తాం. ప్రజా తీర్పును గౌరవిస్తూ, తమని తాము సంస్కరించుకుంటూ.. భవిష్యత్తుపై సరికొత్త ఆశలతో, ఆశయాలతో ముందు కు కదులుతాం అని ట్విట్టర్ వేదికగా ట్విట్ చేశారు.

### పిడుగుపాటుతో మేకల కాపరి మృతి



**నారాయణఖేడ్ ప్రజానావ :** పెద్ద శంకర పేట మండల పరిధిలోని బూరుగుపల్లి చందా నాయక్ తండాకు చెందిన ముడావత్ జైపాల్ (25) మేకల కాపరి. జైపాల్ మంగళవారం మేకలను మేపుతుండగా ఒక్కసారిగా పిడుగు పడటంతో జైపాల్ తోపాటు మూడు మేకలు మృతి చెందినట్లు స్థానికులు పేర్కొన్నారు. చందానాయక్ తాండకు చెందిన జైపాల్ మేకలను కాస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా మృతుడు ముడావత్ జయపాల్ భార్య ప్రస్తుతం గర్భవతి. జైపాల్ పిడుగుపాటుకు మృతి చెందడంతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మృతుడి తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# చావుతప్పి కన్ను లొట్టబోయిన ఎన్డీఏ



**హైదరాబాద్, ప్రజానావ :** సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి 292 స్థానాల్లో గెలిచింది. బీజేపీ 240, తెలుగుదేశం 16, జేడీయూ 12, శివసేన శిందే వర్గం 7, ఎల్జేపీ రామ్‌విలాస్ పాశ్వాన్ వర్గం 5, జనసేన 2, జేడీఎస్ 2, ఆరెల్డీ 2 సీట్లలో విజయం సాధించాయి. ప్రతిపక్ష ఇండియా కూటమి 233 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ 99, సమాజ్‌వాదీ 37, తృణమూల్ కాంగ్రెస్ 29, డీఎంకే 22, శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం 9, ఎన్సీపీ శరద్‌పవార్ వర్గం 7, ఆర్జేడీకి 4, సీపీఎం 4, ఆమ్ ఆద్మీ పార్టీ 4 స్థానాలు గెలిచాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికార పగ్గాలు చేపట్టడం ఖాయమైనప్పటికీ ప్రతిపక్ష కూటమికి ఎన్డీఏకు మధ్య సీట్ల సంఖ్యలో అంతరం తక్కువగానే ఉంది. మూడోసారి మోదీ సర్కార్ కొలువు దీరడానికి మిత్రపక్షాలపై బీజేపీ ఆధారపడాల్సి ఉంది. ఈసారి బలమైన ప్రతిపక్షంతో కేంద్రంలో ప్రభుత్వానికి చిక్కులు తప్పవని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

### ఆదుకున్న తెలుగు రాష్ట్రాలు

దక్షిణాదిలోనూ ఈసారి మెరుగైన స్థానాలను గెలుస్తామని ధీమా వ్యక్తంచేసిన బీజేపీకి మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. తమిళనాట బీజేపీ ఒక్క స్థానం కూడా గెలవలేదు. తమిళనాడులో 39కి ఇండియా కూటమి 38 స్థానాల్లో విజయం సాధించింది. కేరళలో మాత్రం బీజేపీ ఒక స్థానం గెలుచుకుంది. ఇండియా కూటమి 18 సీట్లలో విజయం సాధించింది. ఇతరులు ఒక చోట గెలిచారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్డీయే మెరుగైన ఫలితాలు దక్కించుకుంది. ఒడిశాలో అనుకున్న ఫలితాలు రాబట్టడంలో బీజేపీ సఫలమైంది. ఒడిశాలో 79 స్థానాలు గెలుచుకునే దిశగా అడుగులు వేస్తోంది. 21 లోక్‌సభ స్థానాల్లో 19 చోట్ల ఆధిక్యంలో నిలిచి అధికార బీజేడీని బీజేపీ పెద్ద దెబ్బకొట్టింది. లోక్‌సభలో 543 స్థానాలు ఉండగా సూరత్ లోక్‌సభ స్థానం భాజపాకు ఏకగ్రీవమైంది. ఫలితంగా 542లోక్‌సభ స్థానాలకే పోలింగ్ నిర్వహించారు.

### దెబ్బ కొట్టిన రెండు రాష్ట్రాలు

దేశంలోనే అత్యధికంగా 80 లోక్‌సభ స్థానాలు ఉన్న ఉత్తర్ ప్రదేశ్‌లో బీజేపీ, ఇండియా కూటమి మధ్య హోరాహోరీ జరిగింది. 80 స్థానాలు మావే అనుకుంటే ప్రతిపక్ష కూటమి అంతతేలిగ్గా వదల్లేదు. బీజేపీ 37 చోట్లే గెలవగా ఇండియా కూటమి 42 స్థానాలను కైవసం చేసుకుంది. 48 లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్న మహారాష్ట్రలో కూడా బీజేపీ కూటమి అనుకున్న రీతిలో ప్రజల మద్దతు కూడగట్టలేకపోయింది. శివసేన, ఎన్సీపీ చీలిక పార్టీలతో మహాయుతి ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీజేపీ కూటమి కంటే శివసేన ఉద్ధవ్ వర్గం, శరద్ పవార్ ఎన్సీపీ పార్టీతో కలిసి కాంగ్రెస్ ఏర్పాటు చేసిన మహావికాస్ అఘాడీ ఎక్కువ స్థానాల్లో విజయం సాధించింది. మహారాష్ట్రలో ఎన్డీఏ 17, ఇండియా కూటమి 30 చోట్ల గెలిచాయి.

### బీజేపీని నిలువరించిన టీఎంసీ

రాజస్థాన్‌లోనూ బీజేపీ ఆశించిన ఫలితాలను రాబట్టలేకపోయింది. ఇటీవలే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కమలదళం 25 లోక్‌సభ స్థానాలకుగాను 14 చోట్లే గెలిచింది. 10 చోట్ల ఇండియా కూటమి గెలిచి పట్టు నిలుపుకుంది. బంగాల్‌లో తృణమూల్‌ను గట్టి దెబ్బకొట్టాలని భావించిన కమలదళం ఎన్నికల్లో గట్టి అభ్యర్థులనే నిలిపింది. మెజార్టీ స్థానాలు గెలుస్తామని ధీమాను కనబరిచింది. కానీ అధికార టీఎంసీ బీజేపీని గట్టిగానే నిలువరించింది. 29 స్థానాల్లో గెలిచింది. బీజేపీ 12 స్థానాల్లో గెలిచింది. కాంగ్రెస్ ఒక చోట విజయం సాధించింది.

# వైసీపీ ఘోర ఓటమి..

- పార్టీ చరిత్రలోనే తక్కువ సీట్లు
- కేవలం 11 సీట్లలోనే గెలుపు
- మంత్రులు, మాజీ మంత్రుల ఓటమి



ఏపీ రాజకీయ చరిత్రలో ఈ ఎన్నికల్లో వైసీపీకి పీడ కలలా మిగిలిపోతాయి. ఎందుకంటే ఆ పార్టీ అంత ఘోరంగా ఓటమి పాలైంది. గత ఎన్నికల్లో 151 సీట్లతో చరిత్ర సృష్టించి.. ఏపీలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన పార్టీగా రికార్డులకెక్కింది. కానీ ఇప్పుడు అంతకన్నా దారుణమైన రికార్డును మూటగట్టుకుంది. ఏపీ చరిత్రలోనే అతి తక్కువ సీట్లు సాధించిన అధికార పార్టీగా ముద్ర వేసుకుంది. ఈ ఓటమి మామూలు ఓటమి కాదు. ఎందుకంటే కనీసం ప్రతిపక్ష హోదా కూడా వైసీపీకి దక్కలేదు. అంత ఘోరంగా ఓడించారు ఏపీ ప్రజలు.

**11 సీట్లలోనే గెలుపు..**

వైసీపీ పార్టీ 175 సీట్లలో పోటీ చేస్తే కేవలం 11 సీట్లలో మాత్రమే గెలిచింది. అది కూడా వైసీపీకి పట్టున్న రాయలసీమలోనే అంతో ఇంతో సీట్లు వచ్చాయి. అంతే తప్ప ఉత్తరాంధ్రలో అయితే ఖాతా కూడా తెరవలేదు. ఏకంగా 8 జిల్లాల్లో ఒక్క సీటు కూడా రాలేదంటే ఆ పార్టీ మీద ఎంత వ్యతిరేకత ఉందనేది అర్థం చేసుకోవచ్చు. ఈ ఓటమితో ఫ్యాన్ రెక్కలు పూర్తిగా విరిగిపోయాయి.

**మంత్రుల ఓటమి..**

ఈ ఎన్నికల్లో ఒక్క పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తప్ప మిగతా మంత్రులందరూ ఓడిపోయారు. ఒక్కరు కూడా గెలవలేదు. దాంతో బూతుల మంత్రులకు ఓటర్లు చెంపదెబ్బ కొట్టారంటూ కామెంట్లు వస్తున్నాయి. కొడాలి నాని, రోజా, విడదల రజినీ, అమర్ నాథ్, అంబటి రాంబాబు, దాడిశెట్టి రాజా, బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్ తో సహా మిగతా వారంతా దారుణంగా ఓడిపోయారు. దాంతో వైసీపీకి బలమైన లీడర్ అసెంబ్లీలో లేకుండా పోయారు.

**ఎంపీ సీట్లలోనూ పరాభవం..**

గత ఎన్నికల్లో వైసీపీకి 22 ఎంపీ సీట్లు వస్తే.. ఈ ఎన్నికల్లో ఆ నెంబర్ లో ఒక 2 మాత్రమే వచ్చింది. అంటే ఈ ఎన్నికల్లో 20 ఎంపీ సీట్లను కోల్పోయిందన్నమాట. ఈ సారి భారీగా ఎంపీ సీట్లు సాధించి కేంద్రంలో కీ రోల్ పోషించాలని జగన్ ఆశించారు. కానీ ఇంత దారుణమైన సీట్లు వస్తాయని ఆయన అనుకుని ఉండరేమో.



### 5 లక్షల ఓట్లు ఏమయ్యాయి? కేసులు పెడతా : కేఏ పాల్

**హైదరాబాద్, ప్రజానావ :** పార్లమెంట్ ఎన్నికల్లో విశాఖ పట్నం నుంచి, అసెంబ్లీ ఎన్నికల్లో గాజువాక నుంచి కుండ గుర్తుపై పోటీ చేసిన కేఏ పాల్‌కి షాక్ తగిలింది. ఈ క్రమంలో ఎన్నికల ఫలితాలపై ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ రియాక్ట్ అయ్యారు. తన తండ్రితో పాటు 22 మంది కుటుంబ సభ్యులు ఓటేస్తే తనకు కేవలం 4 ఓట్లే పడ్డాయని ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ ఆవేదన వ్యక్తం చేశారు. సీసీటీవీలను ఏర్పాటు చేయలేదని, తనకు వచ్చే 5 లక్షల ఓట్లు ఏమయ్యా యని, తన కుటుంబ సభ్యుల ఓట్లు ఎక్కడికెళ్లాయని ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ ప్రశ్నించారు. ఈ దరిద్రపు ఎన్నికలు అక్కర్లేదని, తనకు 8 చోట్ల సున్నా ఓట్లు పడ్డాయని అసహనం వ్యక్తం చేశారు. దీనిపై కోర్టుకెళతానంటూ ఆయన మీడియా ఎదుట గోడు వెళ్లబోసుకున్నారు. ఇదిలా ఉంటే ఏపీలో కూటమి లోక్సభ ,అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయాన్ని నమోదు చేసింది. వైసిపి మాత్రం భారీ విజయాన్ని మూట కట్టుకుంది.

### అమ్మ ఆదర్శ పాఠశాలలో మరమ్మతుల పరిశీలన

**ఆత్మకూరు(ఎం) ప్రజానావ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలను నీడ్స్ మంచి పరిసరాలు విద్య అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాలను మూత్రశాలలు ఆట స్థలాన్ని తాగునీటి సదుపాయాన్ని కరెంట్ ఫిట్టింగ్ పనులు దగ్గరుండి చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరే రమేష్, యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఈ ఎన్నికలతో పూర్తిగా పతనం

**ఎమ్మెల్యే మందుల సామేలు**



**తుంగతుర్తి , ప్రజానావ :** తన నియోజకవర్గమైన తుంగతుర్తితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా బీ ఆర్ఎస్ పార్టీని పూర్తిగా బొంద పెట్టామని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో చావుకు దగ్గరైన ఆ పార్టీ పార్లమెంట్ ఎన్నికల కు వచ్చేసరికి పూర్తిగా చచ్చిపోయిందని అన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లు ఏ స్థాయిలో విర్రవీగిందో..? అంతకంటే స్పీడ్ గా ఆ పార్టీ పతనమైందని, దీనికి ఆ పార్టీ పెద్దల నిరంకుశ పాలనేనని ఆయన దుయ్యబట్టారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అంతకుముందు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి ఆయన శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి 9 సీట్లు వస్తే ఈ ఎన్నికల్లో మాత్రం ఒక్క సీటు కూడా గెలుచుకోలేక పతన మైందని అన్నారు. శాసనసభ ఎన్నికల్లో తనకు వచ్చిన మెజార్టీ ప్రకారమే పార్లమెంట్ ఎన్నిక లకు వచ్చిందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలన్నీ చారిత్రాత్మకంగా చరిత్రలో నిలిచిపోతాయని స్పష్టం చేశారు.



# ఇకపై మరింత కష్టపడతానంటున్న సమంత

నటిగా దక్షిణాదిలోని అగ్రతారల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్నారు సమంత. ఇటీవలే ఆమె మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ఐఎండీబీ ఇటీవలే 'గత దశాబ్దంలో ఎక్కువ మంది చూసిన భారతీయ సెలబ్రిటీల జాబితా'పై సర్వే నిర్వహించింది. ఇందులో సమంతకు 13వ స్థానం లభించింది. ఈ విషయంపై ఆమె స్పందించారు. 'నటిగా ఇలాంటి గుర్తింపు తెచ్చుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇది నా కృషికి, అదృష్టానికి తగిన ప్రతిఫలం. ఇండస్ట్రీలో ఇన్నేళ్లు ఎలా గడిచాయో తెలియట్లేదు. కెరీర్‌ను ఇప్పుడిప్పుడే మొదలుపెడ్తున్నట్టు ఉంది. వరుస సినిమాల్లో నటించేందుకు అద్భుతమైన పాత్రలు వస్తున్నాయి. ఇకపై తాను నటించే ప్రతీ సినిమాలో అభిమానుల కోసం రెట్టింపు కష్టపడతా' అని చెప్పారు. కాగా, ఈ జాబితాలో బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణెలి అగ్రస్థానంలో నిలువగా.. షారుక్ ఖాన్, ఐశ్వర్య రాయ్ బచ్చన్, ఆలియా భట్ తర్వాతి స్థానాల్లో నిలిచారు. దక్షిణాది నుంచి తమన్నా, నయనతార 16, 18వ స్థానంలో నిలిచారు.



# బాలయ్య, చిరుల కొత్త సినిమాలపై ఆసక్తి

ఒకవైపు కొత్త సినిమాల విడుదలలు... మరోవైపు కొత్త కలయికల ప్రకటనలతోనూ చిత్రసీమ ఎప్పుడూ సందడిగా కనిపించేది. కానీ కొన్ని నెలలుగా స్తబ్దత నెలకొంది. ఎన్నికలు, ఐపీఎల్ కారణంగా విడుదలలు లేక వేసవి సీజన్ తుడిచి పెట్టుకుపోయింది. ఎన్నికల ఫలితాల తర్వాత మళ్లీ చిత్రసీమలో మునుపటి వాతావరణం నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే కొత్త సినిమాల విడుదలలు ఊపందుకున్నాయి. వారం వారం మూడు సినిమాలొస్తున్నాయి. ఈ నెలలోనే 'కల్కి 2898 ఎ.డి' రాబోతోంది. కొత్త సినిమాల ప్రకటనలకీ రంగం సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవలే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వేడుకలో పాల్గొన్న అగ్ర కథానాయకుడు బాలకృష్ణ 'మాది ఓ కాంబినేషన్ ఉంది, త్వరలోనే ప్రకటిస్తామ'ని చెప్పారు. 'విశ్వంభర' చిత్రీకరణతో బిజీగా గడుపుతున్న మరో అగ్ర నటుడు చిరంజీవి నుంచీ ఓ కొత్త ప్రకటన వెలువడే అవకాశాలున్నట్టు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. మోహన్‌రాజా దర్శకత్వంలో, చిరంజీవి కథానాయకుడిగా ఓ చిత్రం రూపొందనున్నట్టు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన కథా చర్చలు జరుగుతున్నాయి. బి.వి.ఎస్.రవి కథని సిద్ధం చేశారు. సాయిదుర్గా తేజ్ సహా యువ కథానాయకులు నటించే పలు చిత్రాలు అధికారిక ప్రకటన కోసం సిద్ధమవుతున్నాయి.

# కంగువా తరవాత పూజాతో సూర్య మరో సినిమా



త్వరలో 'కంగువా'తో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతున్నారు తమిళ కథానాయకుడు సూర్య. ప్రస్తుతం వరుస సినిమాలతో తీరిక లేకుండా గడుపుతున్న ఆయన.. తన 44వ చిత్రం కోసం దర్శకుడు కార్తీక్ సుబ్బరాజుతో చేతులు కలిపిన సంగతి తెలిసిందే. పూజా హెగ్డే కథానాయిక. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ మొదలైంది. ఈ విషయాన్ని తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఓ వీడియోను పంచుకుంది చిత్రబృందం. 'లైట్స్, కెమెరా, యాక్షన్.. 'సూర్య 44' ప్రయాణం ప్రారంభమైంద'ని వ్యాఖ్యల్ని జోడించింది. ఇందులో సూర్య సరికొత్త లుక్‌లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. లవ్ అండ్ వార్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తుంది. జోజు జార్జ్, జయరామ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.



# రిలేషన్‌షిప్‌లోనే ఉన్నా కృతిశెట్టి కొంటె సమాధానం

తన తాజా సినిమా 'మనమే' ప్రమోషన్‌లో బిజీబిజీగా గడుపుతున్నది బెంగళూరుభామ కృతిశెట్టి. వరుసపెట్టి టీవీ ఛానళ్లకు ఇంటర్వ్యూలు ఇచ్చేస్తున్నది. ఈ క్రమంలో ఎదురవుతున్న చిలిపి ప్రశ్నలకు కూడా తెలివిగా సమాధానాలిచ్చేస్తున్నది ఈ అందాల బేబమ్మ. 'మీరు సింగిలా? రిలేషన్‌షిప్‌లో ఉన్నారా? అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'నేను సింగిల్ కాదు. రిలేషన్ లోనే ఉన్నా' అని సూటిగా సమాధాన మిచ్చేసింది. 'ఎవరితో?' అనడిగితే.. 'నా పనితో.. నా పనితో రిలేషన్‌లో ఉన్నా' అంటూ నవ్వులు పూయించేసింది కృతిశెట్టి. కాబో యేవాడు ఎలావుండాలి? అనడిగితే.. 'మంచివాడై ఉండాలి. నిజాయితీపరుడై ఉండాలి. సాటివారిపై దయ కలిగినవాడై ఉండాలి' అంటూ అందంగా నవ్వేసింది. ఇంకా చెబుతూ 'నాకు డ్యాన్స్ చేయడం ఇష్టం. యాక్షన్ సినిమాలు ఇష్టం. హీరోల్లో రామ్‌చరణ్ అంటే అభిమానం. కలిసి నటించే అవకాశం వస్తే మిస్ చేసుకోను' అంటూ చెప్పుకొచ్చింది కృతిశెట్టి.



# మంచి రోజుల కోసం ఎదురు చూస్తున్నా : పూజా హెగ్డే

మంగళూరు సోయగం పూజా హెగ్డేకు గత కొంతకాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు వరుసగా పరాజయం చెందడంతో రేసులో పూర్తిగా వెనకబడిపోయింది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తాను మంచి రోజుల కోసం ఎదురు చూస్తున్నానని ఆశాభావం వ్యక్తం చేసిందీ భామ. ఆమె కోరుకున్నట్లుగానే తమిళంలో సూర్య సరసన నటించే బంపరాఫర్‌ను దక్కించుకుంది. ప్రస్తుతం సూర్య పీరియాడిక్ చిత్రం 'కంగువ'లో నటిస్తున్నారు. ఇది పూర్తయిన వెంటనే కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో ఓ యాక్షన్ థ్రిల్లర్‌లో నటించనున్నారు. సూర్య నటించబోతున్న 44వ చిత్రమిది. ఈ నెలలోనే సెట్స్‌మీదకు వెళ్లనుంది. తాజాగా ఈ సినిమాలో కథానాయికగా పూజాహెగ్డేను ఖరారు చేశారు. 'బీస్ట్' తర్వాత పూజాహెగ్డే తమిళంలో మరే చిత్రంలో నటించలేదు. సుదీర్ఘ విరామం తర్వాత అక్కడ భారీ అవకాశాన్ని దక్కించుకోవడం విశేషం. ఈ చిత్రం తప్పకుండా పూజాహెగ్డే కెరీర్‌కు బ్రేక్‌నిస్తుందని, ఆమె తిరిగి పూర్వ వైభవాన్ని సాధిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.




# యాక్షన్ థ్రిల్లర్‌గా వాట్ ద ఫిష్

అదితి, జాన్సన్, హరినాథ్ పొలిచెర్లా, సుస్మితా ఛటర్జీ, సత్య ముఖ్య పాత్రలు పోషించిన ఈచిత్రం 'వాట్ ది ఫిష్'. వరుణ్ కోరుకొండ దర్శకత్వంలో విశాల్ బెజవాడ నిర్మించారు. 'ఇదొక యూనిక్ యాక్షన్ థ్రిల్లర్, హిలేరియస్ ఎంటర్‌టైనర్. ఇటీవల విడుదల చేసిన నిహారిక కొణిదెల, వెన్నెల కిశోర్ ఫస్ట్ లుక్ పోస్టర్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.' అని దర్శక నిర్మాతలు చెప్పారు. వివిధ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్రానికి శక్తికాంత్ కార్తీక్ సంగీతం అందిస్తున్నారు.



# ఈ విజయం మోడీకి అంకితం

• ఎంపీ అరవింద్

**నిజామాబాద్, ప్రజానావ :** నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో నా ఎన్నికలు ఈ పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క నిజామాబాద్ మోడీ కుటుంబ సభ్యుల విజయమని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. మంగళవారం నిజామాబాద్ పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ హాల్ కు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపున మొగ్గు చూపారని ఆయన అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ అభ్యర్థులు గెలిచారని అన్నారు. దేశంలో మూడోసారి ప్రధాన మంత్రిగా మోడీ ప్రమాణం స్వీకారం చేయబోతున్నారన్నారు. నా గెలుపు తర్వాత పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకునే సమయం వచ్చిందన్నారు. భారతదేశానికి అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తామన్నారు. తన గెలుపు కోసం అహర్నిశలు చేసిన పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో రెండోసారి గెలిపించిన ప్రజల ఆశలను తప్పకుండా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.

# గెలిచినా.. ఓడినా.. ప్రజల మధ్యనే ఉంటా

- తల్లి ఎంత ఇష్టమో.. నియోజకవర్గ ప్రజలంటే అంతే ఇష్టం
- బీఆర్ఎస్ శ్రేణులందరికీ కృతజ్ఞతలు
- బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు



**ఖమ్మం, ప్రజానావ :** తాను గెలిచినా.. ఓడినా నిత్యం నియోజకవర్గ ప్రజల మధ్యలోనే ఉంటానని బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు కన్న తల్లి ఎంత ఇష్టమో.. నా నియోజకవర్గ ప్రజలు కూడా అంతే ఇష్టమని చెప్పారు. గెలిస్తే పొంగిపోయేది లేదు.. ఓడితే కుంగేది లేదన్నారు. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ప్రశ్నించే గొంతుకగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం.. సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని వెల్లడించారు. ఎంపీగా ప్రజా సేవే లక్ష్యంగా ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా మచ్చ లేని వ్యక్తిత్వంతో ప్రజలకు సేవలు అందించానని గుర్తు చేశారు.



# పడి లేచిన లీడర్స్

**హైదరాబాద్, ప్రజానావ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, కాషాయం పార్టీ దీటుగా ఎదుర్కొని లోక్‌సభ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసింది. ప్రధాని నరేంద్ర మోదీ క్రేజ్‌కు తోడు, కేంద్రంలో అధికారంలోకి వచ్చే పార్టీని గెలిపిస్తే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఓటర్లకు వివరించగలిగారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ దీటుగా ఎదుర్కోగలిగారు.

### కరీంనగర్‌లో సిట్టింగ్‌కే పట్టం..

లోక్‌సభ ఎన్నికల్లో బండి సంజయ్ ఘన విజయం సాధించారు. రాజకీయంగా అనేక ఒడిదొడుకులు ఎదుర్కొన్న ఆయన, నవంబరులో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ చేతిలో ఓటమి పాలయ్యారు. అయినా, ఏమాత్రం పట్టు సడలకుండా నియోజవర్గంలోనే ప్రజలకు అందుబాటులో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 2.12లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో బండి సంజయ్ గెలుపొందారు.

### ఇందూరులో రెండోసారి ఘనవిజయం..

ధర్మపురి అర్వింద్ నిజామాబాద్ లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. సమీప ప్రత్యర్థి, బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ చేతిలో 10,300 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న అర్వింద్ లోక్‌సభ ఎన్నికలు వచ్చేసరికి వ్యూహం మార్చారు. మోదీ చరిష్మాకు తోడు.. తన వ్యూహానికి పదును పెట్టారు. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి పోటీ ఇచ్చినప్పటికీ 1.13లక్షలకు పైగా మెజార్టీతో అర్వింద్ విజయం సాధించారు.

### మెదక్‌లో రఘునందన్ విజయఢంకా..

మెదక్ జిల్లా దుబ్బాక అసెంబ్లీ నుంచి పోటీ చేసిన రఘునందన్‌రావు, బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అయినా, ఆయన పై నమ్మకంతో బీజేపీ అధిష్ఠానం మెదక్ టికెట్ ఇచ్చింది. న్యాయవాది, మంచి వాగ్దాటి కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందిన రఘునందన్‌ను లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు ఆదరించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను దీటుగా ఎదుర్కొని మెదక్ గడ్డపై 25 ఏళ్ల తర్వాత బీజేపీ జెండా రెపరెపలాడించారు.

### మల్కాజిగిరిలో ఈటల హవా..

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లోపోటీ చేసిన ఈటల రాజేందర్ బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి చేతిలో చేతిలో ఓటమి పాలయ్యారు. దీంతో ఈటల పని అయిపోయిందని అంతా అనుకున్నారు. కానీ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఈటల, లోక్‌సభ ఎన్నికలకు వచ్చే సరికి వ్యూహం మార్చారు. మినీ ఇండియాగా పేరున్న మల్కాజిగిరి నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి పై 3.86లక్షల ఓట్ల మెజారిటీతో ఎంపీగా జయకేతనం ఎగురవేశారు.

## కేంద్రంలో మూడోసారి

# ఎన్‌డీఏదే అధికారం

- వికసిత్ భారత్‌కు ఈ విజయం నిదర్శనం
- ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించిన ఈసీకి కృతజ్ఞతలు
- పార్టీ విజయం కోసం పనిచేసిన వారికి అభినందనలు
- పార్టీ కార్యాలయంలో మీడియాతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ :** కేంద్రంలో మూడోసారి ఎన్డీఏ అధికారం చేపట్టబోతుందని ప్రధాని మోదీ అన్నారు. ఫలితాల తరవాత పార్టీ కార్యాలయానికి చేరుకున్న ..ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యం గెలిచిందన్న ప్రధాని మోది.... సబ్‌కా సాత్ .. సబ్‌కా వికాస్ మంత్రం గెలిచిందన్నారు. పార్టీకోసం పనిచేసిన కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. పదేళ్లలో చేసిన అభివృద్ధిని కొనసాగిస్తామన్నారు. పేదలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటుపడతామన్నారు. 2024 ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించిన ఎన్నికల కమిషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రజాస్వామ్యం దేశానికే ఆదర్శమన్నారు. ఇది వికసిత భారత్‌కు స్ఫూర్తి విజయమన్నారు. జమ్మూకశ్మీర్ ఓటర్లు కొత్త చరిత్ర సృష్టించారన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య విక్టరీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ప్రతి రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారన్నారు. బీజేపీకి దేశ ప్రజలు అద్భుతమైన విజయాన్ని అందించారని... తెలంగాణలో బీజేపీ గెలిచిన స్థానాల సంఖ్య రెట్టింపు అయిందన్నారు. ఏపీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. జగన్నాథుడి ఆశీస్సులతో దేశంలో బీజేపీ గెలిచిందన్నారు. 1992 తరువాత కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారం చేపట్టబోతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నేతృత్వంలో.. బీహార్‌లో నితీష్ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి విజయం సాధించిందన్నారు. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిశాలో అద్భుతమైన విజయం సాధించామన్నారు. కేరళలో తొలిసారి బీజేపీ ఒక స్థానంలో గెలుపొందామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రగతికి పెద్దపీట వేస్తుందని ప్రధాని మోది అన్నారు. దేశంలో ఎన్నికలు నిర్వహణ ప్రతి ఒక్కరు గర్వించేలా ఉందన్నారు, ఇది భారతీయుల విజయమన్న మోదీ.. దేశ అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశాన్ని సాంకేతిరంగంలో అభివృద్ధి చేస్తామన్నారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా ఎన్డీఏ పాలన చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజనీతికి కట్టుబడి ఉందన్నారు. ఎన్డీఏ విజయం సాధించడంలో జేపీ నడ్డా చేసిన కృషిని కొనియాడారు. ఢిల్లీలోని బీజేపీ కార్యాలయం దగ్గర కార్యకర్తలు మోదీ... మోదీ అంటూ నినాదాలు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ విజయం సాధించిన తరువాత బీజేపీ అగ్రనేతలు కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. జేపీ నడ్డా మాట్లాడుతూ వరుసగా మూడోసారి బీజేపీ అధికారంలోకి రావడం చారిత్రాత్మకమైన తీర్పు అని నడ్డా అన్నారు. బీజేపీ గెలుపునకు కృషి చేసిన వారందరికి కృత్జతలు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధిని కొనసాగిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో దక్షిణాది రాష్టాల్లో కూడాబీజేపీ జండా రెపరెపలాడిరదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎన్డీఏ కూటమి విజయం సాధించిందన్నారు.మోదీ నేతృత్వంలో మూడోసారి అధికారంలోకి రాబోతున్నామన్నారు. ఇండియా కూటమి చేసిన స్వార్థ పూరిత రాజకీయాలు ఫలించలేదన్నారు. . ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. మోదీ హయాంలో బ్యాంకింగ్ వ్యవస్థ బలపడిరదన్నారు. ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలబెడతామన్నారు.

# చీకటి రోజులు పోయాయ్

- మెగా డీఎస్సీ బాధ్యత నాదే
- విజయంపై పవన్ కల్యాణ్
- 100 శాతం గెలిచామన్న జనసేనాని



**మంగళగిరి, ప్రజానావ :** ఏపీ రాజకీయాల్లో జనసేన సరికొత్త చరిత్ర సృష్టించింది. పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచి దుమ్ములేపింది. 21 సీట్లలో అన్నింటా గెలిచి పవన్ ఇమేజ్ పవర్ ఏంటో చూపించింది. ఇక ఏపీలో కూటమి సునామీ సృష్టించింది. పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఈ క్రమంలోనే కూటమి విజయంపై పవన్ కల్యాణ్ మాట్లాడారు. మంగళగిరి పార్టీ ప్రధాన ఆఫీసులో ఆయన జనసేన నాయకులతో మాట్లాడారు. 'ఇది కక్ష్య సాధింపు విజయం కాదు..5 కోట్ల మంది ప్రజలకు చెబుతున్నా.. ఆ చీకటి రోజులు అయిపోయాయి. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండవల్సిన సమయం వచ్చింది. అప్పట్లో సినిమాల్లో తొలిప్రేమతో విజయం సాధించాను. మళ్లీ ఇప్పుడు 21 సీట్లతో గెలిచే వరకు విజయం రుచిచూడలేదు. మన పార్టీ గెలిచింది కేవలం 21 స్థానాలే కావచ్చు. కానీ చాలా పెద్ద బాధ్యతను ఇచ్చారు. ప్రజలు కోరుకున్న ఏపీని తీర్చిదిద్దుతాం. ఇది కక్ష సాధింపు చర్యలకు సమయం కాదు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలి. వ్యవస్థల్లో రాజకీయ నేతల ప్రమేయం అతితక్కువ ఉండేలా చూసుకుంటాం.నేను 2019లో రెండు చోట్లా ఓడిపోయినప్పుడు ఎంత బాధ్యతతో ఉన్నానో ఇప్పుడు కూడా అంతే బాధ్యతతో ఉన్నాను. నాలో గెలపు అహంకారం అస్సలు లేదు. గెలిచాను అని తెలిసినప్పుడు భయపడ్డాను. ఎందుకంటే ఇల్లు అలకగానే పండగ కాదు. చాలా బాధ్యతతో పని చేయాలి. పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌ను మాత్రమే గెలిపించలేదు. 5 కోట్ల మంది ప్రజల నమ్మకాన్ని గెలిపించారు. రాష్ట్రంలో మెగా డీఎస్సీ బాధ్యత నేనే తీసుకుంటాను. యువతకు చదువుకున్న చదువులకు తగ్గట్టు ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత జనసేన తీసుకుంటుంది. ఏపీని అన్ని విషయాల్లో అగ్రగామిగా చూడాలన్నదే నా కల అంటూ పవన్ కల్యాణ్ చాలా ఎమోషనల్ గా మాట్లాడారు. భారత దేశంలో 100 శాతం కొట్టామంటే అది జనసేనదేనని అన్నారు. 21 స్థానాల్లో పోటీ చేసి 21 స్థానాల్లో గెలిచామన్నారు.

# కడపలో వైఎస్ షర్మిల ఓటమి

• ఎక్కడా ఖాతా తెరవని కాంగ్రెస్ • రాజకీయ జీవితంపై నీలినీడలు



**కడప, ప్రజానావ :** వైఎస్ షర్మిల రాజకీయంగా ఓటమి చెందారు. కాంగ్రెస్ ద్వారా రాజకీయ జీవితం ప్రారంభించాలనుకున్నా ఆమెకు అవకావం దక్కలేదు. ఆమె పోటీ చేసిన కడప లో ఘోరంగా ఓటమి చెందారు. అవినాశ్ రెడ్డి చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. అలాగే కాంగ్రెస్ ఎక్కడా కాతా తెరవలేదు. కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎపిలో రాజకీయం ప్రారంభిం చిన ఆమెకు చేదు అనుభవమే మిగిలింది. ప్రతిపక్షనేత వైయస్ జగన్ అక్రమాస్తుల కేసులో 16 నెలలు చంచల్‌గూడ జైల్లో ఉంటే.. సోదరుడికి మద్దతుగా, పార్టీని ప్రజల్లో నిలబెట్టడం కోసం వేలాది కిలోవిరీటర్ల మేర ఆమె పాదయాత్ర సైతం చేసిందని పేర్కొంటు న్నారు. ఇక 2019 ఎన్నికల్లో వైయస్ జగన్ ముఖ్యమంత్రి కావడంతో.. అతడితో విభేదా లు వచ్చాయని చెబుతున్నారు. దీంతో వైయస్ షర్మిల పక్క రాష్ట్రం తెలంగాణ వెళ్లి.. వైయస్ ఆర్ తెలంగాణ పార్టీ స్థాపించిందని వివరిస్తు న్నారు. ఆ క్రమంలో ఆ రాష్ట్రంలో రాజకీయంగా వైయస్ షర్మిల తీవ్ర వ్యతిరేక పరిస్థితులను సైతం ఎదుర్కొన్నారని వైయస్ఆర్ అభిమాను లు ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు. దీంతో వైయస్ఆర్ టీపీని తన ప్రాణానికి ప్రాణంగా ప్రేమించి కన్నతండ్రికి అత్యంత ఇష్టమైన కాంగ్రెస్ పార్టీలో ఆమె విలీనం చేశారని చెబుతున్నారు. అనంతరం ఏపీ పీసీసీ అధ్యక్ష బాధ్యతలు సైతం ఆమె చేపట్టారని.. దీంతో కడప లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేసి వైయస్ షర్మిల ఓడారని వారు వివరిస్తున్నారు. ఈ దశాబ్ద ప్రయాణంలో రాజన్న ముద్దుబిడ్డ వైయస్ షర్మిల పరిస్థితి దాదాపుగా అన్నింటిని కోల్పోయిందని వైయస్ఆ ర్ అభిమానులు అభిప్రాయపడుతు న్నారు. ఎందుకంటే వైయస్ జగన్‌తో ఉన్న రక్తబంధం తెగిపోయిందని.. అలాగే మెట్టినిల్లు తెలంగా ణలో రాజకీయం చేసి... మళ్లీ పుట్టినిల్లు ఆంధ్రప్రదేశ్ తిరిగి వచ్చేసిందని వివరిస్తున్నారు. తాజాగా కడప ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిం దని చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తన తండ్రి తుది శ్వాస వరకు కొనసాగిన హస్తం పార్టీతోనే తన స్నేహ హస్తం ఇచ్చి కొనసాగిస్తుం దా లేకుంటే.. అనుబంధం అత్మీయ అంతా ఒక బూటకం అంటూ సైలెంట్‌గా సైడ్ అయిపోతారా అని వైయస్ షర్మిల రాజకీయ భవిష్యత్తుపై మహానేత అభిమానులు ఓ విధమైన నిర్వేదంతో చర్చించుకుంటున్నారు.

## జనసేన ఆఫీసుకు చంద్రబాబు

**మంగళగిరి, ప్రజానావ :** టీడీపీ అధినేత చంద్రబాబు మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. పిఠాపురంలో విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్ట బోతున్న జనసేనాని పవన్ కల్యాణ్ కు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. జనసేన పార్టీ ఈ ఎన్నికల్లో 21కి 21 అసెంబ్లీ స్థానాలు, రెండు ఎంపీ స్థానా లు నెగ్గడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబును పవన్, అన్నా లెజ్నెవా దంపతులు సత్కరించారు. ఈ సందర్భంగా పవన్ కుమారుడు అకీరా నందన్ చంద్రబాబు కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్నా రు. ఇక, కుప్పంలో చంద్రబాబు 8వ సారి విజయం సాధించడం, ఏపీలో టీడీపీ సునామీ విజయాల పట్ల పవన్ కూడా హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు అభినందనలు తెలి పారు. అనంతరం చంద్రబాబు, పవన్ కాసేపు చర్చించు కున్నారు. ఈ సందర్భంగా జనసేన కార్యాలయం లో పవన్, లెజ్నెవాలతో పాటు అకీరా నందన్ కూడా ఉన్నాడు.

## గల్ఫ్ పంపిస్తానని మోసం చేసిన వారిపై కేసు

**జగిత్యాల, ప్రజానావ :** ఉపాధి నిమిత్తం విదేశాలకు పంపిస్తామని బాధితుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం సారంగాపూర్ మండలానికి చెందిన కాముని గంగాధర్, జున్ను ప్రసాద్ లు విజేత మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ ద్వారా ఇజ్రాయిల్ దేశంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని బాధితులకు ఆశ చూపారు. నెలకు సుమారు లక్ష రూపాయల జీతం ఉంటుందని చెప్పడంతో నమ్మిన 6 గురు బాధితులు ఒక్కొక్కరు 6 లక్షల రూపాయల చొప్పున 36 లక్షలు ముట్ట చెప్పారు. నెలలు గడిచిన ఇజ్రాయిల్ పంపించకపోవడం డబ్బులు అడిగితే ముఖం చాటేయడంతో మోసపోయమని గ్రహించిన బాధితుల్లో ఒకరైన రాఘవపట్నం కు చెందిన పూరెల్ల సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల్లో ఒకరైన కాముని గంగాధర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు . మోసానికి పాల్పడ్డ మరొక వ్యక్తి జున్ను ప్రసాద్ పరారీలో ఉన్నాడని సీఐ తెలిపారు.

www.prajanaava.in || హైదరాబాద్ బుధవారం, జూన్ 5, 2024 || ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

# సమరోత్సాహంతో భారత్

## నేడు ఐర్లాండ్‌తో తొలి పోరు




**న్యూయార్క్:** టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా బుధవారం తన తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌తో తలపడనుంది. గ్రూప్-ఏలో భాగంగా ఈ మ్యాచ్ జరగనుంది. వెస్టిండీస్, అమెరికాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న ఈ మెగా టోర్నమెంట్‌లో టీమిండియా కూడా ఫేవరెట్‌గా కనిపిస్తోంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ కూడా భారత్‌తో పాటు ఇదే గ్రూపులో ఉంది. ఆదివారం దాయాదితో టీమిండియా తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు ఐర్లాండ్‌తో జరుగుతున్న పోరును భారత్‌కు కీలకంగా తీసుకుంది. ఐర్లాండ్‌పై ఘన విజయం సాధించి రానున్న పోరుకు సమరోత్సాహంతో సిద్ధం కావాలనే పట్టుదలతో ఉంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో టీమిండియా సమతూకంగా కనిపిస్తోంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే ఆటగాళ్లకు జట్టులో కొదవలేదు. కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ సారథి విరాట్ కోహ్లి, యువ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్, శివమ్ దూబె, ఆల్‌రౌండర్లు జడేజా, హార్దిక్‌లపై భారత్ భారీ ఆశలు పెట్టుకుంది. ఇటీవల ముగిసిన ఐపిఎల్‌లో భారత ఆటగాళ్లు మెరుగైన ప్రదర్శనతో అలరించారు. వరల్డ్‌కప్‌లోనూ మెరుపులు మెరిపించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ జట్టుకు చాలా కీలకంగా మారాడు. బ్యాట్‌తోనే కాకుండా కెప్టెన్సీలోనూ సత్తా చాటాల్సిన పరిస్థితి అతనికి నెలకొంది. విరాట్ కోహ్లి కూడా జట్టుకు కీలకమే. వీరిద్దరూ ఈ వరల్డ్‌కప్‌లో ఎలా ఆడతారనేది అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. ఇక వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యపై అందరి దృష్టి నెలకొంది. ఐపిఎల్‌లో అతను పెద్దగా రాణించలేక పోయాడు. అయితే బంగ్లాదేశ్‌తో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో అతను రాణించడం జట్టుకు శుభసూచకంగా చెప్పాలి. బౌలింగ్‌లోనూ భారత్ బలంగా కనిపిస్తోంది. బుమ్రా, సిరాజ్, అర్ష్‌దీప్, జడేజా, కుల్దీప్‌లతో బౌలింగ్ విభాగం కూడా బాగానే ఉంది. రెండు విభాగాల్లోనూ సమతూకంగా ఉన్న భారత్ ఈ మ్యాచ్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది.




### సవాల్ వంటిదే..

ఇక టీమిండియా వంటి బలమైన జట్టుతో పోరు ఐర్లాండ్‌కు సవాల్ వంటిదేనని చెప్పాలి. ఈ మ్యాచ్‌లో గెలవాలంటే అసాధారణ ఆటను కనబరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించక తప్పదు. మరోవైపు ఐర్లాండ్‌ను కూడా తక్కువ అంచనా వేసే పరిస్థితి లేదు. ఆ జట్టులో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదు. కెప్టెన్ పాల్ స్టిర్లింగ్, లొర్కాన్ టక్కర్, హారి టెక్టర్, ఆండ్రూ బల్‌బిర్నీ, రాస్ అడైర్, డాక్‌రెల్ వంటి మ్యాచ్ విన్నర్లు జట్టులో ఉన్నారు. దీంతో భారత్‌కు గట్టి పోటీ ఎదురైనా ఆశ్చర్యం లేదు.






## 150 పరుగులు చేస్తే గొప్ప

### టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ

**న్యూయార్క్:** టీ20 ప్రపంచకప్ 2024కు ఆతిథ్యం ఇస్తున్న అమెరికా, వెస్టిండీస్ పిచ్‌లు నెమ్మదిగా ఉన్నాయని, ఈ వికెట్స్‌పై 140 నుంచి 150 పరుగులు చేసినా గొప్పేనని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా టీమిండియా బుధవారం ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో మంగళవారం మీడియాతో మాట్లాడిన రోహిత్ శర్మ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. పిచ్‌లు నెమ్మదిగా ఉన్న నేపథ్యంలో 140 పరుగులు చేసినా కాపాడు కోవచ్చని తెలిపాడు. '140-150 పరుగులు కూడా మంచి స్కోరే. ఐర్లాండ్‌ను తక్కువ అంచనా వేయడానికి లేదు. ఇటీవలే ఆ జట్టు పాకిస్థా న్‌ను ఓడించింది. ఐర్లాండ్‌ను కూడా బలమైన జట్టుగానే చూస్తున్నాం. పిచ్‌లు నెమ్మదిగా ఉన్న నేపథ్యంలో బ్యాటర్లు ఆచితూచి ఆడాలి. పరుగుల కోసం దూకుడు కనబర్చవద్దు.'అని రోహిత్ శర్మ తెలిపాడు. ఐర్లాండ్‌తో బరిలోకి దిగే టీమిండియా కాంబినేషన్‌పై రోహిత్ శర్మ ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. 'టీమ్ కాంబినేషన్ ఎలా ఉంటుందో నాకు తెలియదు. నలుగురు స్పిన్నర్లు కూడా ఆడవచ్చు. బౌలింగ్ ఆప్షన్ ఉండటం జట్టుకు కలిసొచ్చే అంశం. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో స్పిన్నర్లంతా రాణించారు. వారంతా రెండేసి ఓవర్లు బౌలింగ్ చేశారు.'అని సమాధానమిచ్చాడు.

### ఆటగాళ్లకు భద్రత కట్టుదిట్టం

పిచ్ కండిషన్స్ అందరికీ ఒకేలా ఉంటాయని, మూడు విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన జట్టును విజయం వరిస్తుందని రోహిత్ తెలిపాడు. మెగా టోర్నీలో ఆటగాళ్లు, ప్రేక్షకుల భద్రతకు ముప్పు ఉందనే హెచ్చరికల నేపథ్యంలో ఆతిథ్య దేశం సెక్యూరిటీని పెంచిందని, వారి రూల్స్‌ను గౌరవించాలన్నాడు. లేకుంటే ఆతిథ్య దేశం తీసుకునే కఠిన చర్యలకు ఇబ్బంది పడుతారని, ఎవరూ కూడా రక్షించలేరని హెచ్చరించాడు. టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా భారత్ వర్సెస్ పాకిస్థాన్ మధ్య ఆదివారం జరిగే మ్యాచ్‌ను అడ్డుకుంటామని ఐసీస్ గ్రూప్ నుంచి ఓ పోస్టర్ వెలువడింది. దాంతో అమెరికా పోలీసులు అప్రమత్తమయ్యారు. టీమిండియా ఆటగాళ్ల భద్రతను కట్టుదిట్టం చేశారు. టీమిండియాలోని ప్రతీ ఆటగాడికి సెక్యూరిటీ కల్పించారు.

### లోక్‌సభ ఎన్నికల్లో

## యూసఫ్ పఠాన్ విజయం

### కాంగ్రెస్ కీలక నేతపై గెలిచిన మాజీ క్రికెటర్

**కోల్‌కతా:** టీమిండియా మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్ లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించారు. బెంగాల్‌లోని బహరంపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన.. కాంగ్రెస్ కీలక నేత అధిర్ రంజన్ చౌధురిపై గెలుపొందారు. మంగళవారం వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో ఆలిండియా తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థిగా యూసఫ్ పఠాన్ 73వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో అధిర్ రంజన్‌ను ఓడించారు. ముర్షీదాబాద్ జిల్లాలోని బహరంపూర్ నియోజకవర్గం నుంచి అధీర్ రంజన్ చౌధరి 1999 నుంచి వరుసగా ఐదుసార్లు ఎంపీగా విజయం సాధించారు. బెంగాల్‌లో కాంగ్రెస్‌కు పెద్ద దిక్కుగా ఉన్న ఆయన.. యూసఫ్ పఠాన్ చేతిలో చిత్తయ్యారు. బీజేపీ నుంచి ప్రముఖ డాక్టర్ నిర్మల్ చంద్ర సాహా బరిలో నిలిచినా ఆయన కనీస పోటీ ఇవ్వలేకపో యారు. యూసఫ్ పఠాన్‌కు 4,76,913 ఓట్లు రాగా.. అధీర్ రంజన్‌కు 4,03,651 ఓట్లు పడ్డాయి. బీజేపీ అభ్యర్థి నిర్మల్ చంద్ర సాహాకు 3,48726 ఓట్లు వచ్చాయి.యూసఫ్ పఠాన్ స్వస్థలం గుజరాత్‌లోని బరోడా. తమ రాష్ట్రం కాకపోయినా.. నాన్ లోకల్ అభ్యర్థి అయినా బహరంపూర్ నియోజకవర్గ ప్రజలు యూసఫ్ పఠాన్‌కే పట్టం కట్టారు. బహరంపూర్‌లో ముస్లింల జనాభా 50 శాతానికిపైనే ఉంటుంది. నియోజకవర్గంలో ముస్లింల జనాభా ఎక్కువ అయినప్పటికీ.. 1952 నుంచి ఇప్పటి వరకూ ప్రధాన పార్టీలేవీ ముస్లింలకు ఇక్కడ టికెట్ కేటాయించలేదు. దాంతో ముస్లిం మెజార్టీ నియోజకవర్గమైన బహరం పూర్ నుంచి ఇప్పటి దాకా




ముస్లింలెవరూ ఎంపీలుగా ఎన్నిక కాలేదు. దీంతో టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఈసారి వ్యూహాత్మకంగా యూసఫ్ పఠాన్‌ను బరిలోకి దించి ఫలితాన్ని రాబట్టింది. ఇప్పటి వరకూ బహరంపూర్‌లో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తూ వచ్చిన ముస్లింలు తమ మతానికి చెందిన యూసఫ్ పఠాన్‌ను గెలిపించుకున్నారు. యూసఫ్ పఠాన్ గతంలో ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహించారు. దీంతో బెంగాల్ ప్రజలకు కూడా ఆయన చేరువయ్యారు. యూసఫ్ పఠాన్ తరఫు న ఆయన తమ్ముడు, టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తన అన్నకు ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.



## సెమీస్‌లో స్వియాటెక్

### గాఫ్, సిన్నర్ ముందుకు

**పారిస్:** ప్రతిష్ఠాత్మకమైన ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్ టోర్నమెంట్ మహిళల సింగిల్స్ విభాగంలో టాప్ సీడ్ ఇగా స్వియాటెక్ (పోలండ్), మూడో సీడ్ కొకొ గాఫ్ (అమెరికా) సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లారు. పురుషుల విభాగంలో రెండో సీడ్ జన్నిక్ సిన్నర్ (ఇటలీ) క్వార్టర్ ఫైనల్లో విజయం సాధించాడు. పదో సీడ్ గ్రిగోర్ దిమిత్రోవ్ (బల్గేరియా)తో జరిగిన పోరులో సిన్నర్ 62, 64, 76 తేడాతో జయకేతనం ఎగుర వేశాడు. ఆరంభం నుంచే సిన్నర్ ఆధిపత్యం చెలాయించాడు. తొలి రెండు సెట్లను ఎలాంటి ప్రతిఘటన లేకుండానే సొంతం చేసుకున్నాడు. మరోవైపు నాలుగో సీడ్ అలెగ్జాండర్ జ్వరేవ్ (జర్మనీ) ప్రికార్టర్ ఫైనల్ పోరులో అతి కష్టం మీద విజయం సాధించాడు. మహిళల సింగిల్స్‌లో స్వియాటెక్ 60, 62 తేడాతో ఐదో సీడ్ మార్కెటా వొండ్రుసొవా (చెక్)ను చిత్తు చేసింది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన స్వియాటెక్ అలవోక విజయంతో సెమీస్‌కు దూసుకెళ్లింది. మరో పోరులో గాఫ్ 46, 62, 63తో 8వ సీడ్ ఓన్స్ జాబేర్ (ట్యూనీషియా)ను ఓడించింది.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. TELTEL02116